ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వికారాబాద్

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 20

కాకి లెక్కలకు..
చెక్

రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో హరిత హారం కార్యక్రమాన్ని చేపట్టింది. నాటిన ప్రతి మొక్కకు లెక్క ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రెండు విడతల్లో నాటిన మొక్కలకు పక్కా సమాచారం అధికారుల వద్ద లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సర్కార్ గూగుల్ మ్యాప్‌తో ఆయా ప్రాంతాలను అనుసంధానం చేస్తూ ప్రాంతాల వారీగా ప్రతి మొక్కను ట్యాగింగ్ చేస్తున్నారు. దీంతో ప్రతి మొక్కకు లెక్క ఉంటుంది. అంతేకాకుండా మొక్కలను సంరక్షించే విషయంలో జవాబుదారీతనం కూడా పెరగనుంది. జిల్లాలో 1.25 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యం నిర్దేశించగా ఇప్పటి వరకు 36.15 లక్షల మొక్కలు నాటారు. ఇందులో 8.63 లక్షల మొక్కలకు ట్యాగింగ్ పూర్తి చేశారు.

7



బ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధికే 'పరిషత్'

సీఎం కేసీఆర్ దేశంలో ప్రప్రథమంగా బ్రాహ్మణ పరిషత్‌ను ఏర్పాటు చేసి, రూ.100 కోట్ల సంక్షేమ నిధిని కేటాయించారు. బ్రాహ్మణుల్లోని పేదల అభివృద్ధి కోసం అన్ని రకాలుగా చేయూతనందించేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. పట్టణ ప్రాంత దేవాలయాల్లో పని చేసే వారికి రూ.12 వేలు, గ్రామాల్లో పని చేసే వారికి రూ.10 వేల వేతనం ఇచ్చేందుకు క్యాబినెట్ సబ్ కమిటీలో నిర్ణయించాం.

20



సమావేశంలో మాట్లాడుతున్న డా.కే.వీ.రమణాచారి

ఇసుకాసురులు

- తెలంగాణ - కర్ణాటక సరిహద్దులో జోరందుకున్న అక్రమ ఇసుక రవాణా
- కాగ్నానదిలో ఇసుకను ఎక్స్‌కవేటర్లతో టిప్పర్లలో లోడ్ చేస్తున్న వైనం
- ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులు
- ఇరు రాష్ట్రాల నాయకుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు
- ఆగ్రహిస్తున్న స్థానిక రైతులు, ప్రజలు
- నిద్రావస్థలో అధికార యంత్రాంగం




ట్రాక్టర్లలో తరలిస్తున్న ఇసుక (ఫైల్)

తెలంగాణ, కర్ణాటక సరిహద్దులో ఉన్న కాగ్నా నదిలో కొందరు అక్రమార్కులు తెల్లవార్లు ఇసుక జాతర చేస్తున్నారు. ఎక్స్‌కవేటర్లతో ఇసుకను డంప్ చేసి ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ఈ ఇసుక మాఫియాలో రెండు రాష్ట్రాల నాయకుల హస్తం ఉన్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రతిరోజూ వందల సంఖ్యలో ఇసుక టిప్పర్లు అధికారుల ముందే తిరుగుతున్నా.. తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

8



తెలంగాణ-కర్ణాటక సరిహద్దు వద్ద కాగ్నా నదిలో ఎక్స్‌కవేటర్లతో ఇసుకను తోడుతున్న దృశ్యం



కల్యాణశోభలో లక్ష్మీనారాయణులు

కన్నుల పండువగా..
లక్ష్మీనారాయణుల కల్యాణం


వికారాబాద్‌లో శ్రీవైభవలక్ష్మీ సహితవిష్ణు దేవాలయ నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం శ్రీ లక్ష్మీనారాయణుల కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు.

20

సమీకృత కలెక్టరేట్ నిర్మాణ స్థలాన్ని
పరిశీలించిన కలెక్టర్

జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ దివ్య, ఆర్కిటెక్చర్ ఉషారెడ్డితో గురువారం పరిశీలించారు. కలెక్టరేట్‌కు వెళ్లే ప్రధాన మార్గం, కలెక్టరేట్ నిర్మాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

3



వికారాబాద్ రైతుబజార్

మోదం.. ఖేదం

- రైతులకు శాపంగా మారుతున్న రైతుబజార్లు
- అక్కడ వ్యాపారులదే హవా..
- అన్నదాతలకే చోటు లేని వైనం

11

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

చదువుతోపాటు విద్యాయేతర అంశాల్లోనూ రాణించేలా కృషి

● సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల వికారాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ శారదా వెంకటేశం



వికారాబాద్ అర్బన్ : జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చదువుతో పాటు విద్యాయేతర అంశాల్లో తగిన శిక్షణ ఇచ్చి ఉత్తమ భవిష్యత్తు ఉండేలా తీర్చిదిద్దుతాం. జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు ఎనిమిది ఉన్నాయి. అందులో నాలుగు బాలికల పాఠశాలలు ఉండగా, నాలుగు బాలుర పాఠశాలలు ఉన్నాయి. కొత్తగడి బాలికల గురుకుల పాఠశాలలో 688 మంది విద్యార్థులు ఉండగా, కోకట్ యాలాల్ మండలంలో 640, బంట్వారం పాఠశాలలో 240, మోమిన్‌పేట గురుకుల పాఠశాలలో 240 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. బాలుర గురుకుల పాఠశాలల్లో అనంతగిరిపల్లిలో 670 మంది విద్యార్థులు, పెద్దేముల్‌లో 160, పరిగిలో 640, కొడంగల్ 240 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మోమిన్‌పేట గురుకుల పాఠశాలకు ఐదున్నర ఎకరాలు, కొడంగల్ పాఠశాలకు నాలుగున్నర ఎకరాలు, పెద్దేముల్ పాఠశాలకు ఐదు ఎకరాలు, బంట్వారం పాఠశాలకు ఎనిమిది ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని మహిళా డిగ్రీ కళాశాల ప్రస్తుతం మొయినాబాద్‌లో కొనసాగుతోంది. మొదటి, రెండవ సంవత్సరాల్లో విద్యా బోధన జరుగుతోంది. స్థానికంగా డిగ్రీ కళాశాలకు కావాల్సిన సరైన భవనం లేనందున డిగ్రీ కళాశాలను అక్కడ కొనసాగించాల్సి వస్తున్నది. మరో ఏడాది, రెండేళ్లల్లో ఆ డిగ్రీ కళాశాలను వికారాబాద్‌కు తీసుకువచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటికే కళాశాల నిర్మాణం కోసం కొంపల్లి సమీపంలో ఐదు ఎకరాల స్థలాన్ని అధికారులు అప్పగించారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపిస్తాం. ఈ సంవత్సరం స్కూల్ యూనిఫామ్ దుస్తులు ఇంకా రాలేదు. రాగానే విద్యార్థులకు అందజేస్తాం. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) సలహా మేరకు విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులకు నెలలో ఆరుసార్లు మాంసాహారం అందిస్తున్నాం. నాలుగుసార్లు చికెన్, రెండుసార్లు మటన్ అందిస్తున్నాం. ప్రతిరోజు కోడిగుడ్డు, మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నాం. పిల్లలకు సాయంత్రం స్నాక్స్‌గా బెల్లం చెక్కీలు, పకోడి, క్యారెట్ హల్వా అందజేస్తున్నాం. ఉదయం అల్పాహారం కింద పూరీ, బొండా తదితర పౌష్టికాహారం అందిస్తున్నాం. కొత్తగడిలో డ్రైనేజీ పనులు పూర్తయినప్పటికీ విద్యుత్ సంబంధమైన పనులు మిగిలిపోయాయి. అనంతగిరిపల్లిలో పనులు అలాగే ఉండిపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. ఈ విషయం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు తెలియజేశాం. కాంట్రాక్టర్‌ను తప్పించి మరో కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించాలని కోరాం. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉన్నారు. ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించిన వారు ఉన్నారు. 31న జరిగే గురుకుల ఉపాధ్యాయ పరీక్షలు పూర్తయిన తరువాత పూర్తిగా రెగ్యులర్ ఉపాధ్యాయులు వచ్చే అవకాశం ఉంటుంది. పాఠశాలల్లో అన్నిరకాల పోటీలకు విద్యార్థులను పంపిస్తున్నాం. ఈ నెల 15న జరగనున్న స్వాతంత్ర్య వేడుకల్లో సైతం మా పాఠశాలల విద్యార్థులు వారి ప్రతిభను వేడుకల్లో ప్రదర్శించబోతున్నారు. గత సంవత్సరం 10వ తరగతిలో జిల్లాలో మా పాఠశాల విద్యార్థిని అత్యుత్తమ మార్కులు సాధించింది. మా విద్యార్థులు రాసిన ఆర్టికల్స్ పత్రికల్లో సైతం ప్రచురితమయ్యాయి. విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లేలా కృషి చేస్తున్నాం.

సామాజిక, ఆధ్యాత్మిక సేవల్లో స్ఫూర్తిదాయకం

శ్రీ సత్యసాయి సేవాసమితి

● పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణాలు

● మారుమూల గిరిజన తండాల్లో నీటి ట్యాంకులు

● విద్యార్థులు, యువకుల్లో ఆధ్యాత్మిక చింతనకు కృషి


● షాద్‌నగర్ ప్రాంతంతో సత్యసాయిబాబాకు అనుబంధం

ఆధ్యాత్మికం

షాద్‌నగర్‌టౌన్: మానవ సేవయే సాయి సేవ.. అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి సేవాదళ్ సభ్యులు. సామాజిక, ఆధ్యాత్మిక సేవల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సత్యసాయి సేవాసమితి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. పలు స్వచ్ఛంద సంస్థలకు భిన్నంగా తమదైన శైలిలో ఒకరి నుంచి రూపాయి ఆశించకుండా సామాజిక సేవల కోసం స్వయంగా సేవాదళ్ సభ్యులే డబ్బులు పోగుచేసుకుని పలు మారుమూల గ్రామాలతో పాటు గిరిజన తండాల్లో శాశ్వత సేవలు అందిస్తున్నారు. విద్యార్థులు, యువకులు, మహిళల్లో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేందుకు నిరంతరం కృషిచేస్తున్నారు. చిన్నారుల్లో సైతం ఆధ్యాత్మిక చింతనను అలవర్చాలనే ఉద్దేశంతో బాలవికాస్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వివరాల్లోకి వెళితే....

పట్టణంలో సుమారు 20 సంవత్సరాల క్రితం కేవలం ఐదు మంది సభ్యులతో భగవాన్ శ్రీ సత్యసాయి భజన మండలి ఏర్పాటైంది. అయితే మండలిలో అత్యధికంగా సభ్యులు, భక్తులు చేరడంతో భజన మండలి నుంచి సేవా సమితిగా ఎదిగింది. 15 సంవత్సరాల నుంచి ఈ సంస్థలో సుమారు 60 కుటుంబాలకు చెందిన వారు చేరారు. దీంతో సేవాసమితి అప్పటి కన్వీనర్‌గా ఉన్న అశోక్‌రెడ్డి నేతృత్వంలో పలు సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపడుతూ వచ్చారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని కేశంపేట మండలంలోని లింగందన గ్రామంలో ఇళ్లు లేని మూడు నిరుపేద కుటుంబాలకు శాశ్వత ప్రాతిపదికన మూడు పక్కా ఇళ్ల నిర్మాణాలు గావించి వారికి ధారాదత్తం చేశారు. సేవాదళ్ సభ్యులే స్వయంగా డబ్బులు జమ చేసి ఈ గృహాలను నిర్మించారు. ఈ గృహాల లబ్ధిదారుల్లో ఒకరు పుట్టు అంధుడు కాగా, మరో వ్యక్తి వికలాంగుడు కావడం విశేషం. మరొకరు నిండు వృద్ధుడు. అలాగే ఈ మండలంతో పాటు కొందుర్గు, ఫరూఖ్‌నగర్, కొత్తూర్ మండలాల్లోని పలు గిరిజన తండాల్లో తాగునీటి కష్టాలను చూసిన సమితి సభ్యులు మినీ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని మల్లారెడ్డి గూడ వద్ద ఓ పెద్ద బస్ షెల్టర్‌ను కూడా నిర్మించారు. అలాగే మూడు నెలలకోసారి ఏదైనా గ్రామాన్ని ఎంచుకుని ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామ సేవ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలోని నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, మురుగు కాలువలు, రోడ్లు, ఆలయాలను శుభ్రం చేయడం, చిన్నారులకు బాలవికాస్ కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మిక ప్రబోధాలు బోధించడం, మూగ జీవాలకు వైద్య సేవలు అందించడం, గ్రామంలోని పలు గృహాల్లో గృహ భజనలు నిర్వహించడం చేస్తూ వస్తున్నారు.

ఇక ఆధ్యాత్మిక సేవల విషయానికి వస్తే.... ప్రతి గురువారం పట్టణంలోని పద్మావతి కాలనీలో గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం నగర సంకీర్తన, సాయంత్రం భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కులమతాలకతీతంగా దసరా, దీపావళి, ఉగాది, మహాశివరాత్రి, రంజాన్, బక్రీద్, క్రిస్మస్ పర్వదినాల్లో ఉదయం నగర సంకీర్తన, సాయంత్రం భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



1956లో ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామ సమీపంలో నివాసముండే భూస్వామి నర్సింహారెడ్డి గృహానికి సత్యసాయి విచ్చేసినట్లు పూర్వీకులు చెబుతున్నారు. అక్కడ ఉన్న భవనంలో వారం రోజులు బస చేసి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు స్వయంగా నిర్వహించారని తెలిపారు. అలాగే ఇదే మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామానికి కూడా ఆయన వచ్చారని, పాలమూరు జిల్లాలోని పాలెం, జడ్చర్ల పట్టణాల్లో బస చేశారని చెప్తుంటారు. ఇదే మండలం బూర్గుల గ్రామానికి చెందిన అప్పటి హైదరాబాద్ స్టేట్ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు సత్యసాయిబాబా భక్తుడు కావడం విశేషం.




నిరుపేద మహిళకు నిత్యావసర సరుకులు అందిస్తున్న సేవాదళ్ సభ్యులు (ఫైల్)



సత్యసాయిబాబా వారం రోజుల పాటు బస చేసిన గృహం ఇదే (ఇన్‌సెట్‌లో) గృహస్తులతో మాట్లాడుతున్న సత్యసాయిబాబా (ఫైల్)

సేవా తత్పరత కలిగిన వారికి సంస్థలో చోటు



సేవాతత్పరత కలిగిఉండి నిస్వార్థంగా సామాజిక, ఆధ్యాత్మిక సేవలు అందించే యువకులు సంస్థలో చేరవచ్చు. అయితే సంస్థ నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేయాల్సి ఉంటుంది. ఎలాంటి దురలవాట్లకు లోను కాకుండా పదిమందికి మేలు చేసే గుణంతో ముందుకు సాగేవారిని ఆహ్వానిస్తున్నాం.

-వెంకటయ్య, సత్యసాయి సేవాసమితి కన్వీనర్

ఆధ్యాత్మికతకు నిలయం సాయిధామం

భక్తి

కీసర: మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని శ్రీ సాయిధామ సాయిబాబా ఆలయం భక్తుల కోర్కెలు తీర్చుతూ కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. మండల పరిధి లోని అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని సాయిధామం స్వామీజీ సత్యాపందానందా స్వామిజీ ఆశీస్సులతో 30 సంవత్సరాల క్రితం తన సొంత ఖర్చుతో సాయిబాబా ఆలయం నిర్మించారు. విగ్రహ ప్రతిష్ఠ జరిగిన అనతి కాలంలోనే ఆలయం ఎంతో అభివృద్ధి సాధించింది. కాగా సాయిబాబా కోరిన కోర్కెలు తీర్చుతుండటంతో భక్తులు అధిక సంఖ్యల్లో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. సాయిబాబాకు అతి ప్రీతికరమైన వారం గురువారం రోజు భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యల్లో విచ్చేసి ప్రత్యేకమైన అభిషేకాలు నిర్వహిస్తారు. సాయిబాబా కోరిన కోర్కెలు తీర్చుతుండటంతో ఆలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కాగా స్వామిజీ కేవలం ఆధ్మాత్మికతకే ప్రాధాన్యత ఇవ్వకుండా ఆనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు, గోశాల, గ్రంథాలయం, హోమియోపతి వైద్యశాల, ఉచిత విద్యాలయంతో పాటు పలు ధార్మిక సేవలు కొనసాగించి ఇటీవల స్వామి సన్నిధి చేరిపోయారు. అనంతరం భక్తులు సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూ స్వామిజీ సత్యాపందా



సాయిధామం (ఇన్‌సెట్‌లో) సాయిబాబా

పాత పింఛన్ సాధన దిశగా అడుగు పడాలి

ఉద్యోగపర్వం

● పట్లోళ్ల అనిల్, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, టీఎస్‌సీపీఎస్ఈఏ



బషీరాబాద్ : 2014 సెప్టెంబర్-1న ప్రభుత్వ ఉద్యోగంలోకి ప్రతి ఒక్కరూ సీపీఎస్ అనే కొత్త విధానంలోకి నెట్టివేయబడినారు. ఈ సీపీఎస్ విధానంలో ఉద్యోగి జీతం నుంచి (బేసిక్-డీఏ) 10 శాతం తీసుకుని కూడా పదవీ విరమణ తర్వాత పింఛన్ ఇవ్వడంలేదు. పాత పింఛన్ విధానంలో జీతంలో నుంచి ఒక్క రూపాయి తీసుకోకపోయినా పింఛన్ అమలు చేస్తున్నారు. ఉద్యోగులందరూ ఒకే విధమైన ఉద్యోగ బాధ్యతలు చేస్తున్నప్పుడు ఇలా వ్యత్యాసం చూపడం సరికాదు. అందుకే ఉద్యోగులందరూ టీఎస్‌సీపీఎస్ఈఏ (తెలంగాణ స్టేట్ కంట్రీబ్యూటరీ పింఛన్ సిస్టం ఎంప్లాయిస్ అసోసియేషన్) ఒకే గొడుగు కిందకు వచ్చి సీపీఎస్ రద్దు దిశగా పోరాటాన్ని కొనసాగిస్తున్నాం. ఇందులో భాగంగా ఫిబ్రవరి 26న నిజాం కళాశాలలో 36 వేల పైచిలుకు ఉద్యోగులతో శంఖారావం నిర్వహించి సెప్టెంబర్ 1న సామూహిక సెలవుకు సన్నద్ధం అయినాం. ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రభుత్వంగా పేరుగాంచిన తెలంగాణ ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి భారతదేశంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి నెంబర్ వన్‌గా ఉండాలని ఉద్యోగుల తరపున కోరుతున్నాను.

నులిపురుగుల వల్ల తీవ్ర అనర్థాలు

వ్యక్తిగత పరిశుభ్రత అవవసరం

ప్రతి ఒక్కరూ అల్జెండజోల్ మాత్రలు వేసుకోవాలి

జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివ్యదేవరాజన్

వికారాబాద్ అర్బన్ : కడుపులో నులిపురుగులు పెరగడం వల్ల పోషకాహార లోపం, రక్తహీనత సమస్య తలెత్తి విద్యార్థులు వయస్సుకు తగినట్లు ఎదగలేరని జిల్లా కలెక్టర్ దివ్య అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సంవత్సరానికి రెండుసార్లు నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు. నులిపురుగుల బారిన పడిన పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదగలేరని చెప్పారు. విద్యార్థులు గోర్లను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు కత్తెరించుకోవాలని సూచించారు. భోజనం చేసేముందు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అల్బెండజోల్ మాత్రలు 19 సంవత్సరాలలోపు వారు ఎవరైనా వేసుకోవచ్చని ఆమె తెలిపారు. మాత్రలు అన్ని పాఠశాలల్లో, అంగన్‌వాడి కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆమె వైద్యాధికారులను ఆదేశించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ దశరథ్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,60,237 మంది పిల్లలకు గుర్తించడం జరిగిందన్నారు. అంగన్‌వాడీలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలలకు వైద్య సిబ్బంది వెళ్లి మాత్రలను పంపిణీ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ మనోహర్, డీఐవో డాక్టర్ సుధాకర్‌షిండే, వైద్యులు సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ మూర్తి, సూపర్‌వైజర్ రవీందర్, ప్రిన్సిపాల్ డాక్టర్ శారదా వెంకటేశ్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు త్వరగా పరిష్కరించాలి

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ దివ్యదేవరాజన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, కులాంతర వివాహాలపై కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత విచారణ అధికారితో కలిసి ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై మూడు నెలలకు ఒకసారి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సభ్యుల సలహాలు సూచనలు, పోలీసులు, సాంఘిక సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు ఆమె తెలిపారు. 2017లో ఇప్పటివరకు 23 కేసులను నమోదు చేసినట్లు ఆమె చెప్పారు. జిల్లాలో కులాంతర వివాహాలు చేసుకున్నవారికి ప్రోత్సాహకంగా మూడు లక్షల రూపాయలను మంజూరు చేయడంతో పాటు ఒక్కో జంటకు రూ. 50 వేల వంతున అందజేయడం జరుగుతుందన్నారు. సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్వెస్టిగేటర్ మహేందర్‌సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ వేగవంతం చేయాలని సూచించారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్ వెంటనే దాఖలు చేసినట్లయితే ఫిర్యాదుదారుల్లో నమ్మకం కల్పించిన వారమవుతామని అన్నారు. ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు మహేందర్‌సింగ్ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. సమావేశంలో డీఎస్‌సీడీవో హన్మంత్‌రావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణల, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సమీకృత కలెక్టరేట్ నిర్మాణ స్థలం పరిశీలన

వికారాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ ఆర్కిటెక్చర్ ఉషారెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. ప్రతిపాదిత కలెక్టరేట్‌కు వెళ్లే ప్రధాన మార్గం, కలెక్టరేట్ స్థలాన్ని పరిశీలించారు. కలెక్టరేట్ నిర్మాణం ఏ విధంగా జరుగుతుందనేది ఆమె వివరించారు. ఏ భవనం ఎక్కడ నిర్మాణం చేస్తారు, పార్కింగ్ ఎక్కడ ఉంటుందనేది ఆమె క్షేత్రస్థాయిలో చూపించారు. ఎక్కడెక్కడ ఏయే నిర్మాణాలు వస్తాయనేది ఆమె తెలిపారు. సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం ఏ విధంగా ఉండబోతోందనేది ఆర్కిటెక్చర్ ఉషారెడ్డి డిజిటల్ డిజైన్ ప్రదర్శించారు.

అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టరేట్ నిర్మాణంపై ఆర్కిటెక్చర్ ఉషారెడ్డి సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారి వెంట ఆర్ అండ్ బీ ఈఈ ప్రతాప్, తహసీల్దార్ చిన్నప్పల నాయుడు తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ధారూరు : కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో బుధవారం రాత్రి మృతి చెందాడు. ధారూరు మండల పరిధిలోని గట్టెపల్లి గ్రామానికి చెందిన బుడగజంగం యాదయ్య(50) ఈ నెల 7న మధ్యాహ్నం ఇంట్లో ఒంటిపై కిరోసిన పోసుకుని నిప్పంటించుకుని తీవ్రంగా గాయపడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని 108 అంబులెన్స్‌లో తాండూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ యాదయ్య బుధవారం రాత్రి మృతి చెందాడు. కాగా మూడు సంవత్సరాలుగా యాదయ్య మతిస్థిమితం లేకుండా ప్రవర్తించేవాడనీ, గతంలో రెండు సార్లు ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించినట్లు ఏఎస్ఐ చెప్పారు. కుమారుడు పెంటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాపు చేస్తున్నట్లు ఏఎస్ఐ అంజయ్య చెప్పారు.

చెట్టును ఢీకొన్న లారీ

తాగిన డ్రైవర్‌కు దేహశుద్ధి చేసిన గ్రామస్థులు



చెట్టుకు ఢీకొన్న లారీ, కూర్చున్న డ్రైవర్

తాండూరు రూరల్ : డ్రైవర్ మద్యం తాగి లారీని వేగంగా దూసుకొచ్చి రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే పక్కకు తప్పుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు డ్రైవర్‌కు దేహశుద్ధి చేశారు. తాండూరు మండలం మల్కాపూర్ ఇండియా సిమెంటు కర్మాగారంలో సిమెంటును లోడ్ చేసుకునేందుకు ఓ ట్రాన్స్‌పోర్టుకు చెందిన లారీ పార్కింగ్‌లో నిలిపాడు. డ్రైవర్ మద్యం తాగి లారీని పార్కింగ్‌లో నుంచి మిట్టబాస్పల్లి గ్రామం మీదుగా వెళుతుండగా, ఆత్కూర్ అశోక్ పొలం వద్ద వేగంగా నడుపుతూ చెట్టును ఢీకొట్టాడు. అప్పటికే స్థానికులు రోడ్డుపై వెళుతుండగా, లారీ వేగాన్ని చూసి పక్కకు తప్పుకున్నారు. అంతలోనే లారీ చెట్టుకు ఢీకొనడం చూసి డ్రైవర్‌ను నిలదీశారు. డ్రైవర్ తాగిన మత్తులో మాట్లాడటం చూసి ఆగ్రహించిన గ్రామస్థులు కిందకు దించి దేహశుద్ధి చేశారు. డ్రైవర్ లారీని అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. ట్రాన్స్‌పోర్టు నుంచి మరో డ్రైవర్ వచ్చి లారీని తీసుకెళ్లాడు.

వాహనదారులు ధృపత్రాలు కలిగి ఉండాలి

జిల్లా రవాణ శాఖ అధికారి దుర్గాదాస్



వాహనాలు తనిఖీ చేస్తున్న దుర్గాదాస్

పూడూరు : డ్రైవింగ్ లైసెన్స్‌లతోపాటు వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని జిల్లా రవాణ శాఖ అధికారి దుర్గాదాస్ పేర్కొన్నారు. గురువారం పూడూరు మండల పరిధిలోని హైదరాబాద్-బీజాపూర్ అంతరాష్ట్రీయ రహదారిపై మన్నెగూడ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలు పరిశీలించారు. ధృవపత్రాలు లేని వాహనాలకు చలాన్‌లు ఇచ్చారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచించారు. ఆయన వెంబండి సిబ్బంది ఉన్నారు.

ఏబీవీపీ కళాశాలల బంద్ విజయవంతం

వికారాబాద్ రూరల్ : అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) చేపట్టిన వికారాబాద్‌లో కళాశాలల బంద్ విజయవంతమైంది. ఇతర జిల్లాలో కలెక్టరేట్లను ముట్టడించిన ఏబీవీపి నాయకుల పట్ల పోలీసులు వ్యహరించినతీరును నిరసిస్తూ గురువారం ఏబీవీపీ ఇచ్చిన పిలుపు మేరకు వికారాబాద్‌లో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపి నగర కార్యదర్శి స్వామి మాట్లాడుతూ, అణచివేతతో విద్యార్థి ఉద్యమాలను అణచిలేరన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింహాచారి, మనోజ్, శ్రీకాంత్, నర్సింహులు, దుర్గాప్రసాద్, మధు, రాము, నవీన్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో దోపిడీ పాలన సాగుతోంది

తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్



మాట్లాడుతున్న చెరుకు సుధాకర్

పరిగి : రాష్ట్రంలో దోపిడి పాలన కొనసాగుతోందని తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్ ఆరోపించారు. సామాజిక తెలంగాణ సాధన కోసం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.రామన్న పరిగిలో చేపట్టిన ఉద్యమ దీక్షకు చెరుకు సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో దోపిడీ పాలనకు చమరగీతం పాడేందుకు ఉద్యమకారులంతా ముందుకు రావాలన్నారు. సామాజిక తెలంగాణ లక్ష్యంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఏర్పడిందని చెప్పారు. సామాజిక తెలంగాణ నిర్మాణంలో అన్నివర్గాలు భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలంగాణ ఇంటి పార్టీ కార్యచరణను రూపొందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయనీ, వచ్చే ఎన్నికల్లో పతనం కావడం తప్పదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇంటి పార్టీ జిల్లా అధ్యక్షుడు రామన్న, టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చందులాల్ బానోత్, నాయకులు సునీత్‌కుమార్, దేవదాసు, దస్తయ్య, అంజి, రమేశ్ బాబు, వెంకటేశ్, ఎదిరె నర్సింహులు, బాలన్న, ఆనంద్‌కుమార్, కృష్ణ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

'నాణ్యమైన భోజనం అందించాలి'

షాబాద్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో పద్మావతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.

సీపీఎస్ అమలు చేయడం సిగ్గుచేటు

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.వెంకటరత్నం

వికారాబాద్ రూరల్ : సీపీఎస్ మహమ్మారిని తరిమికొట్టడానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు ఏకం కావాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.వెంకటరత్నం అన్నారు. గురువారం వికారాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ విధానం అనేది పెద్ద మహమ్మారి అని అన్నారు. దీన్ని ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు ఆనాటి ప్రభుత్వాలు దీన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తే అన్ని ప్రజా సంఘాల అడ్డుకున్నాయన్నారు. యూపీఏ ప్రభుత్వం దీన్ని అమలు చేసిందనీ, నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలోనూ దీన్ని అమలు చేయడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు ఏకమై సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్, వివిధ సంఘాల నాయకులు కిష్టయ్య, వినోద్‌కుమార్, గోపాల్, శంకర్, ఉమేష్, రత్నం, పరమేష్, మాణిక్యం, కృష్ణమూర్తి, రవి, సురేష్, రాములు, అజయ్, ప్రశాంతి, శివలీల, ఆర్ఐ విజయ్, అనిత, కరుణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టా పాసుబుక్ పోయినది

★ హరిజన్ సాయప్ప S/o. లక్ష్మప్ప. గ్రామము అక్కంపల్లి, మండలం యాలాల్, జిల్లా వికారాబాద్ గారి ఒరిజినల్ పట్టా పాసు బుక్కు పోయినది. సర్వే నంబరు 63/E, '00-14 గుంటలకు సంబంధించిన ఒరిజినల్ పట్టా పాసు బుక్కు అక్కంపల్లి నుండి యాలాల్ బస్సులో వెళుతుండగా పోయినది. ఎవరికైనా దొరికినచో సంప్రదించగలరు. Ph: 9885895827 AJH-388524

LOANS

★ అపరిమిత రుణాలు!!! ఆస్తిపై విద్యార్థులకు, రైతులకు, కొత్తవ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంక్ తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. UNLIMITED FINANCIAL LTD. ఫోన్: 8054949494, 8054959595. AJH-277

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

క్రీడల ద్వారా హిందు సంస్కృతిని చాటాలని హిందూజనశక్తి రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు లలిత్‌కుమార్, కుమార్, జిల్లా అధ్యక్షుడు మధుకర్ అన్నారు. హిందు జనశక్తి ఆధ్వర్యంలో గురువారం పరిగిలోని శివాలయం దగ్గర క్రీడాపోటీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ, క్రీడకారులు హిందుత్వాన్ని చాటేవిధంగా మెలగాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బి.రాంచంద్రయ్య, రాముయాదవ్ మండల అధ్యక్షుడు వేముల పెంటయ్య పాల్గొన్నారు. - పరిగి



సత్ఫలితాలనిస్తున్న 'ఉపాధి' పనులు

పారంఫాండ్స్‌తో పెరుగుతున్న భూగర్భ జలాలు

కులకచర్ల: కేంద్ర ప్రభుత్వ పరిధిలో కొనసాగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సత్ఫలితాలను ఇస్తోంది. ఉపాధి హామీ పథకం ద్వారా సగటు మనిషికి ఏదో ఒక పనిని కల్పించడం ద్వారా ఉపాధిని ఇవ్వాలని సంకల్పించిన కార్యక్రమం రైతులకు వరంగా మారింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ పనులు లేక ఖాళీగా ఉన్న కూలీలకు చేతి నిండా పని కల్పించేందుకు రైతులకు ఆసరాగా పనులు ఎంచుకున్నారు. రైతుల పొలాల్లో పారంఫాండ్స నిర్మాణం, నీటి నిల్వ గుంతలు, కంపోస్ట్ ఎరువు తయారు చేయుట, ఇంటింటికి ఇంకుడు గుంతలు మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు.

పారంఫాండ్స్‌తో ప్రయోజనాలు..

రైతుల పొలాల్లో అతి తక్కువ భూమి ఒక అరగుంటలో పారంఫాండ్ నిర్మాణం చేపట్టవచ్చు. ప్రతి వర్షం చుక్కను ఒడిసి పట్టేందుకు ఉపయోగ పడుతుంది. దీంతో భూగర్భ జలాలు సైతం పెరుగుతాయి. పొలాల్లో క్రిమిసంహారక మందులు వేసేందుకు నీటి ద్వారా మందులు కలిపి పిచికారి చేసుకోవచ్చు. 15-20 రోజుల వరకు వర్షం పడని సమయంలో ఈ నీటిని పొలాలకు మళ్లించుకోవచ్చు. మండల పరిధిలో 50కి పైగా రైతుల పొలాల్లో పారంఫాండ్ పనులు చేపట్టినట్లు ఏపీవో మల్లికార్జున్ తెలిపారు భూగర్భ జలాలు అడుగంటుతున్న సమయంలో జలాల పెంపే లక్ష్యంగా రైతుల పొలాల్లో నీటి నిల్వ గుంతలు, ఇంటింటికి ఇంకుడు గుంతల పనులు చేపట్టడం జరిగిందన్నారు. వీటి నిర్మాణాల వల్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు అభివృద్ధి జరిగి నీరు పుష్కలంగా ఉండే అవకాశం ఉంటుంది. చేపట్టిన ప్రతి పని దగ్గర సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల కారణంగా ఉపాధి హామీలో చేపట్టే పనులు రైతులకు సత్ఫలితాలను ఇస్తున్నాయి.



ఉపాధి హామీ పథకంలో తవ్విన పారంఫాండ్ (ఫైల్)



ప్రస్తుతం నీటితో నిండిన పారంఫాండ్

రైతులకు ఎంతో ఉపయోగం..



ఉపాధి హామీ పథకంలో రైతుల పొలాల్లో నిర్మించిన పారంఫాండ్స పనులు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. కురిసిన వర్షాల వల్ల నీటి మళ్లింపు ద్వారా పూర్తిగా నిండాయి. నీటి నిల్వ వల్ల సమీప బోరు బావుల్లో నీరు పెరిగే అవకాశం ఉంది. రైతులు ముందుకొచ్చి తమ పొలాల్లో పారంఫాండ్స పనులు చేపట్టాలి.

- ఏపీవో మల్లికార్జున్

ఇంటర్వ్యూ



మరుగుదొడ్ల నిర్మాణంలో 100 శాతం సక్సెస్

యాదవరెడ్డి, గూడూరు సర్పంచ్

దోమ: మండల పరిధిలోని గూడూరు గ్రామ పంచాయతీలో వంత శాతం మరుగు దొడ్ల నిర్మాణాలు చేపట్టి, పన్నులు వసూలు చేసి మండలంలో గ్రామాన్ని ప్రథమ స్థానంలో నిలిపామని గూడూరు సర్పంచ్ యాదవరెడ్డి తెలిపారు.

ప్ర: గ్రామంలో 100 శాతం మరుగుదొడ్లు నిర్మించడానికి, ఇంటి పన్ను వసూలు చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు..?

జ: మరుగుదొడ్లు నిర్మించుకోని వారికి పింఛన్, రేషన్ సరుకుల పంపిణీ నిలిపివేశాం. దీంతో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకొచ్చారు.

ప్ర: గ్రామానికి ఎన్ని నిధులు వచ్చాయి.? ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టారు.?

జ: గ్రామానికి రూ.30 లక్షల నిధులు వచ్చాయి. వాటితో గ్రామంలో సీసీ రోడ్లు, తాగునీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రతలు తీసుకున్నాం.

ప్ర: ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?

జ: గ్రామంలో వాసన్ స్వచ్ఛంద సంస్థ, 14వ ఆర్థిక సంఘం నిధులచే అండర్‌డ్రైనేజీ నిర్మాణం చేపట్టాం. మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నాం.

ప్ర: గ్రామంలో ఇప్పటి వరకు ఇంటి పన్నులు ఎంతశాతం వసూలు చేశారు..?

జ: గ్రామంలో 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేశాం, అట్టి నిధులను గ్రామాభివృద్ధికి ఉపయోగిస్తున్నాం.

'యంగ్‌లీడర్స్' ఆధ్వర్యంలో రక్త నమూనాలు

కులకచర్ల: రక్త పరీక్ష నమూనాలు చేయించుకోవడం ఎంతో ఉపయోగకరం అని మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామ సర్పంచ్ భారతమ్మ, కొండయ్యగౌడ్ తెలిపారు. గురువారం గ్రామంలో యంగ్‌లీడర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 278 మందికి రక్త నమోనా పరీక్షలు నిర్వహించి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఫౌండేషన్ మండల కో-ఆర్డినేటర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

'ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి'

పూడూరు: పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు శ్రీసాయి ఓరల్ హెల్త్ ఫౌండరేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏఎస్ నారాయణ అన్నారు. గురువారం పూడూరు స్టేజీ సమీపంలోని శ్రీసాయి ధ్యాన మందిరంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరానికి 160 మంది రోగులు హాజరవగా 50 మంది రోగులను కంటి ఆపరేషన్ నిమిత్తం నగరంలోని ఆసుపత్రికి తరలించారు.

'పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తప్పనిసరి'

కులకచర్ల: పిల్లల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రతలు తీసుకోవాలని ఎంఈవో అబీబ్‌హైమద్ తెలిపారు. జాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నూలి పురుగుల నివారణ మాత్రలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ వర్షాకాలం సీజన్‌లో కొత్త నీరు చేరి అపరిశుభ్రత చోటు చేసుకోవడం వల్ల పిల్లలు అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, భోజనం వేడిగా ఉన్నప్పుడే తీసుకోవాలని, భోజనానికి ముందు, మల విసర్జన తరువాత చేతులు శుభ్రంగా కడుకోవాలన్నారు. పిల్లల్లో ఏర్పడే నట్టల నివారణ కోసం ప్రభుత్వం నివారణ మాత్రలు పంపిణి చేస్తుందని, వాటిని పిల్లలకు వేయాలని తెలిపారు. వైద్యాధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ, మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో నూలి పురుగుల నివారణ మాత్రలు వేయడం జరిగిందన్నారు. అందుబాటులో లేని విద్యార్థులకు మరోమారు మాత్రలు వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవీందర్‌గౌడ్, సిహెచ్‌వో చంద్రప్రకాష్, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పూడూరులో...

పూడూరు: జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విద్యార్థులకు నూలి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. పూడూరు, మైసమ్మగడ్డ, చిన్నబండ తండాలు, గొంగుపల్లి గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు నూలి పురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కడుపులో నూలి పురుగులు ఉంటే చిన్నారులలో శారీరక, మానసిక ఎదుగుదల ఉండదన్నారు. నివారణకు గాను ఈ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సు బీమమ్మ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నూలి పురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ఎంఈవో

సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ ధర్నా



రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థులు

పరిగి: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం పరిగిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకోను నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర ప్రతినిధులు ఐ.నరసింహా, హరికృష్ణయాదవ్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న రూ.1700 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనుమతిలేని 29 నారాయణ కళాశాలలను సీజ్ చేయాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన డిగ్రీ ఫీజులను తగ్గించి స్కాలర్‌షిప్పులను రూ.10 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రకాంత్, నర్సింహులు, జగన్, సాయి వెంకట్, పవన్, అనంతరాములు, రవి, నవీన్ పాల్గొన్నారు.

ఐనాపూర్ సరుకుల పంపిణీ బాధ్యత మరో డీలర్‌కు

దోమ: మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామం రేషన్ షాపు-17లోని సరుకులను గురువారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 16వ షాపుకు సరుకులను అప్పగించడం జరిగిందని తహసీల్దార్ అజీబ్‌ఉన్నీసా తెలిపారు. గత నెల నుంచి రేషన్ షాపు 17లోని రేషన్ సరుకులను రెవెన్యూ అధికారులచే కార్డుదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రేషన్ సరుకులు డీలరు షాపు నుంచి గ్రామ పంచాయతీకి తరలిస్తుండగా గత రెండు రోజుల క్రితం డీలరు కుటుంబ సభ్యులు సరుకులు తరలించకుండా అడ్డుకున్న విషయం విధితమే. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సరుకులను గ్రామంలోని షాపు-16కు తరలించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సురేష్ కుమార్, వీఆర్వోలు అనురాధ, నరేందర్, రాజు, రాఘవేందర్ పాల్గొన్నారు.

నేడు రైతు దినోత్సవ సదస్సు

పరిగి: రైతు దినోత్సవం సందర్భంగా ఎస్బీఐ ఏడీబీ పరిగి శాఖ అధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు పరిగిలోని శారద గార్డెన్‌లో సదస్సును నిర్వహిస్తున్న ఎస్బీఐ పరిగి శాఖ మేనేజర్ ఎం.మురళీధరన్ తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మండల పరిధిలోని బొంపల్లి ఎస్సీ కాలనీలో రాణీ రుద్రమ్మదేవీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి ప్రభావతి, నాయకులు రాములు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. - **దోమ**



రెగ్యులరైజ్ చేయాలని వినూత్న నిరసన

పరిగి: ఎస్‌పీఎం కార్మికులను రెగ్యులరైజ్ చేసి, ఈఎస్ఐ, పీఎఫ్ వసతి కల్పించాలని కోరుతూ, గురువారం గేదెకు వినతిపత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి ఎం.రవీందర్, ఎస్‌పీఎం నాయకులు ఆనందర్, జంగయ్య మాట్లాడుతూ, ఆరురోజులుగా సమ్మెను కొనసాగిస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ హామీలు తప్పా, ఏ ఒక్కటి నేరవేచ్చడం లేదన్నారు. రెగ్యులరైజ్ చేసే వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భీమయ్య, రాజు, సుధాకర్, మొగులయ్య, యాదయ్య పాల్గొన్నారు.



గేదెకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు
జేఎల్‌బీ శాస్త్రి, ఏసీవో 9885228979
అడ్వర్టైజ్‌మెంట్స్ (ప్రకటనల) కొరకు
ఎం శివప్రసాద్ 9985921387
మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తేవాలనుకుంటున్నారా!
కె.ఆంజనేయులు 9985411093



హజ్ యాత్రకు తరలి వెళ్తున్న వారిని ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం స్థానిక ఎంఐఎం తాలూకా పార్టీ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ ఆధ్వర్యంలో హజ్ యాత్రీకులు అలావుద్దీన్‌అన్సారి తదితరులను సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర స్థలం హజ్ యాత్రకు తరలి వెళ్లడం అదృష్టంగా భావించాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. - **కొడంగల్**

కొడంగల్ రోడ్లకు దశ తిరిగింది..

● *అంతర్గత రోడ్లపై సర్కార్ నజర్*
● *రూ. 35 లక్షలతో పలుకాలనీల్లో రోడ్లు*

కొడంగల్‌రూరల్: అంతర్గత రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం దృష్టి సారించడంతో గ్రామాల్లోని రోడ్లు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాయి. ఇటివల ఉపాధిహామీ పథకం కింద గ్రామాల్లో చేపట్టిన అంతర్గత రోడ్లు సీసీ రోడ్లుగా అభివృద్ధి చెందడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మండలంలోని చిన్ననందిగామంలో సీసీ రోడ్ల అభివృద్ధితో కొంత మేర ఇబ్బందులు తప్పాయని ప్రజలు చెబుతున్నారు. గ్రామాల్లోని అంతర్గత రోడ్ల అభివృద్ధి కోసం దాదాపు రూ.35 లక్షల వ్యయంతో కాలనీల్లో సీసీ రోడ్డు పనులను పూర్తి చేసినట్లు పంచాయతీ రాజ్ ఏఈ రవికిరణ్ రెడ్డి, సర్పంచ్ మేఘమాల తెలిపారు. అధ్వానంగా మారిన అంతర్గత రోడ్లతో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు సీసీ రోడ్ల ఏర్పాటుతో పలు కాలనీల ప్రజలకు ఇబ్బందులు తొలగిపోయాయి. ఇదీలా ఉండగా సీసీ రోడ్డు పనులు చేపట్టిన వాటికి సకాలంలో బిల్లులు అందకపోవడంతో మిగతా పనులను చేపట్టేందుకు నాయకులు వెనకడుగు వేస్తున్నారు. సకాలంలో బిల్లులు అందితే మిగతా కాలనీల్లోని అంతర్గత రోడ్లు సీసీ రోడ్లుగా మార్చేందుకు కృషి చేస్తామని సర్పంచ్ మేఘమాల తెలిపారు. సీసీ రోడ్ల అభివృద్ధితో పాటు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడితే గ్రామాల్లో ఇబ్బందులు ఉండవని ప్రజలు కోరుతున్నారు. సీసీ రోడ్లను మార్చిలోపు పూర్తి చేయాలని నిబంధనలు ఉండటంతో మండలంలోనే అత్యధికంగా చిన్ననందిగామ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. సీసీ రోడ్లతో పాటు బీజాపూర్-హైదరాబాద్ రోడ్డు నుంచి గ్రామానికి రోడ్డు అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరిస్తే రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడవని గ్రామస్థులు కోరుతున్నారు. మరిన్ని నిధులను కేటాయించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.



చిన్ననందిగామలో సీసీ రోడ్డు

బీజేపీకి కార్యకర్తలే అండ

దౌల్తాబాద్: బీజేపీలో కార్యకర్తలే నాయకులని పార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కూరవెంకటయ్య అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో బీజేపీకి సభ్యత్వం 24వేల వరకు ఉందని, 215 పోలింగ్ బూత్‌లకు 200 బూత్ కమిటీలను నియమించినట్లు పేర్కొన్నారు. దీంతోపాటు పాలమూర్ జిల్లాలో మండల మోర్చా కమిటీల్లో కొడంగల్ మొదటి స్థానంలో ఉందన్నారు. నియోజకవర్గంలోని బీజేపీ నాయకులకు ఇప్పుడే పార్టీ టికెట్ ఇస్తే బీజేపీ జెండాను ఎగరవేస్తామన్నారు. 2019లో పార్టీ అధిష్టానం ఆదేశించి అభ్యర్థిని బరిలో ఉంచితే భారీ మెజార్టీతో గెలుపొందేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన బలమైన ఓటు బ్యాంకు ఉందన్నారు. గత రెండు సార్లు మిత్రపక్షం పార్టీ అభ్యర్థి ఉండటంతో బీజేపీ నుంచి పోటీ చేయలేదన్నారు. మిత్రపక్షం అభ్యర్థికి బీజేపీ మద్దతు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కృష్ణయ్య, కనకప్ప, మహిపాల్, కుంద్రునర్సిములు, రవినాయక్, మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు



ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్: రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా రోజుకో కార్యక్రమంతో ప్రత్యేక పూజలు చేపడుతున్నారు. గురువారం నిర్వహించిన ఆరాధనోత్సవ పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారం రోజుల పాటు కొనసాగే ఉత్సవాల్లో స్వామివారికి అభిషేకం, పూజ కార్యక్రమం, రథోత్సవం తదితర వాటిని పురోహితులు కొనసాగిస్తున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న గురునాథ్‌రెడ్డి పురాతన రాఘవేంద్రస్వామి ఆలయ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు అక్కిశ్రీనివాసమూర్తి, జయతీర్థచారి, నాయకులు నరహరివశిష్ట, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

బొంరాస్‌పేట్: ప్రభుత్వం కురుమ గొల్ల యాదవుల కోసం అందించిన గొర్రెలకు పశువైద్య సిబ్బంది నట్టల నివారణ మందులను వేశారు. గురువారం తుంకిమెట్లలో మండల పశువైద్యాధికారిణి జోష్న, గొర్రె కాపరుల సంఘం గ్రామ అధ్యక్షుడు మేకలగోపాల్ సమక్షంలో నట్టల నివారణ మందులను వేశారు. కార్యక్రమంలో ఓఎస్ శేఖర్, కృష్ణయ్య, రాములు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

'యువత రక్తదానానికి ముందుకు రావాలి'

బొంరాస్‌పేట్: యువకులు ప్రమాదాలు సంభవించిన సమయంలో ఎలాంటి వారికైనా రక్తదానాన్ని చేసేందుకు ముందుకు రావాలని యంగ్ లీడర్స్ మండల అధ్యక్షుడు నరేందర్‌సాగర్ పిలుపునిచ్చారు. దుప్‌చర్లలో యువతకు రక్తనమూనాలను పరిశీలించి రక్తగ్రూపులను వివరించారు. శిబిరంలో 100 మంది యువతకు రక్త గ్రూపుల వివరాలను తెలియజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో యంగ్ లీడర్స్ నాయకులు వెంకట్, శ్రీను, ఆనంద్, రవి పాల్గొన్నారు.

'క్రాప్ రుణాలను రెన్యువల్ చేసుకోవాలి'

కొడంగల్‌రూరల్: పంటల సాగు కోసం బ్యాంకు నుంచి పొందిన రుణాలను రైతులు ఏడాదిలోపు రెన్యువల్ చేసుకోవడం శ్రేయస్కరమని హస్నాబాద్ ఎస్బీఐ మేనేజర్ దినేశ్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్ననందిగామ గ్రామంలో ఆయన రైతులతో మాట్లాడుతూ క్రాప్ రుణాలను పొందిన రైతులు రుణాలను రెన్యువల్ చేసుకుంటే వడ్డీ మాఫీ అవుతుందన్నారు. రెన్యువల్ చేసుకోని వారు ఒప్పంద పత్రంపై సంతకాలు చేస్తే 4వ విడత రుణమాఫీ డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ హస్నాబాద్ బ్యాంకుకు రావాలంటే ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, కొడంగల్ ఎస్బీఐ బ్యాంకుకు అనుసంధానం చేస్తే బాగుంటుందని కోరారు. సమావేశంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఫాదుల్లాహుసేన్ దర్గాలో వర్షం కోసం ప్రార్థనలు



బొంరాస్‌పేట్: వర్షాలు కురవాలని ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. గురువారం మండల కేంద్రం బొంరాస్‌పేట్‌లోని పెద్ద చెరువు కట్టపై వెలిసిన షాదుల్లాహుసేన్ దర్గా దగ్గర కందూర్ నిర్వహించారు. మధ్యాహ్నం ప్రార్థనలు నిర్వహించి వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండటంతో పాటు పెద్ద చెరువు నిండాలని కోరారు. కార్యక్రమంలో కో అప్షన్ సభ్యుడు సయ్యద్‌మునీర్, మైనోద్దీన్, ఎక్బాల్‌పాష, గౌస్‌మీయ పాల్గొన్నారు.

'విద్యార్థులు ఉన్నత విద్యాభివృద్ధికి కృషి చేయాలి'



నోటు పుస్తకాలను అందిస్తున్న శ్రీరాంరెడ్డి

కొడంగల్: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు కృషి చేయాలని శ్రీరాంరెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ శ్రీరాంరెడ్డి పిలుపునిచ్చారు. చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం స్థానిక జడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు విద్యాభివృద్ధి కోసం తమ వంతుగా తోడ్పాటును అందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూతను అందిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో నాయకులు కృష్ణంరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ



మాత్రలను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

కొడంగల్‌రూరల్: జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ చేపట్టారు. గురువారం స్థానిక జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు ఆశా కార్యకర్తలు మాత్రలను అందించారు. మండల పరిధిలోని అంగడిరైచూర్ గ్రామంలో ఆప్తాల్మిక్ వైద్యుడు హరినాథ్‌నెహ్రూ, వైద్య సిబ్బంది పాఠశాల విద్యార్థులకు ఆల్‌బెండ జోల్ మాత్రలను పంపిణీ చేశారు.

బొంరాస్‌పేట్‌లో...

విద్యార్థుల్లో నులిపురుగుల నివారణ కోసం వైద్యులు గోపాల్ ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో ఆయన పర్యటించి మాత్రలు అందించారు. రెయిన్‌బో ప్రాథమిక పాఠశాలలో వైద్యుడు గోపాల్‌తో పాటు మరో వైద్యుడు కొండల్, ఫార్మసిస్టు సుదర్శన్, నీరజ, పాఠశాల కరస్పాండెంట్ రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

దౌల్తాబాద్‌లో...

పాఠశాలల విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు ఆల్‌బెండ జోల్ మాత్రలను పంపిణీ చేశారు. గురువారం మండల పరిధిలోని గోకఫస్లాబాద్, పోల్కంపల్లి, దేవరఫస్లాబాద్ గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్‌బెండ జోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు సూపర్‌వైజర్ రఫీ తెలిపారు.

కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు

కొడంగల్: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతున్నారు. మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాల్లో గురువారం మాజీ జడ్పీ వైస్ చైర్మెన్ కృష్ణ, వీఆర్ఓ రాంచందర్ తదితరులు పరిశీలించారు. గ్రామంలోని మురుగు కాల్వలను పూర్తిగా తొలగించి వర్షపు నీరు తరలి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. గ్రామంలో పారిశుధ్య పనులను ముమ్మరంగా కొనసాగిస్తూ పూర్తి స్థాయిలో డ్రైనేజీలో మురుగును తొలగించనున్నట్లు పేర్కొన్నారు.

'ప్రజావాణి' ఫిర్యాదుతో అధికారుల స్పందన



పర్సాపూర్‌లో కమాన్ గోడను పరిశీలిస్తున్న అధికారులు

కొడంగల్: నిజాం కాలంలో నిర్మాణం చేపట్టిన గ్రామ ప్రవేశ ద్వారం శిథిలావస్థకు చేరి ప్రమాదాలకు నిలయంగా మారిందని ప్రజావాణిలో గ్రామస్థులు అందించిన ఫిర్యాదు మేరకు అధికారులు పరిశీలించారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదు మేరకు మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామ ప్రవేశ ద్వారాన్ని వికారాబాద్ పంచాయతీరాజ్ ఈఈ మనోహర్ రావు, ఏఈ రవికిరణ్‌రెడ్డి గురువారం పరిశీలించారు. కమాన్ ముఖద్వారంతో పాటు పాఠశాల ప్రహరిగోడ తదితర వాటిని పరిశీలించారు. ప్రజావాణిలో ఫిర్యాదు అందించిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కేశవులు తదితరుల సమక్షంలో కమాన్ ముఖ ద్వారాన్ని పరిశీలించి అందుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు
జేఎల్‌బీ శాస్త్రి, ఏసీవో
9885228979
అడ్వర్టైజ్‌మెంట్స్ (ప్రకటనల) కొరకు
టి. కాశప్ప
9493451293
మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తేవాలనుకుంటున్నారా!
ఫకీరప్ప
9985410954

'ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి'

మోమిన్‌పేట: సమాజంలోని ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటిస్తూ, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఎంపీడీవో శైలజారెడ్డి సూచించారు. గురువారం చంద్రశేఖర్‌నగర్ కాలనీలో వాటర్ ట్యాంకు వద్ద ఉన్న పిచ్చిమొక్కలను, గడ్డిని తొలగించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ శాంత, గ్రామ కార్యదర్శులు నర్సిములు, మాధవి, తదితరులు పాల్గొన్నారు.



నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



విద్యార్థులకు మాత్రలు వేస్తున్న డాక్టర్ మాధురి

ధారూరు: వైద్య శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్‌వాడి కేంద్రాలలో వైద్య సిబ్బంది నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. విద్యార్థులకు వైద్యాధికారి డాక్టర్ మాధురి నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 1 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేస్తున్నామని చెప్పారు. పిల్లల్లో నులిపురుగులు ఏర్పడడం వల్ల రక్తహీనత, పోషకాహార లోపం కలిగి పిల్లలు విద్యలో, ఆటల్లో వెనుకబడిపోతారని ఆమె చెప్పారు. చేతులను పరిశుభ్రంగా కడుక్కున్న తరువాతనే పిల్లలు భోజనం చేసేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండలంలో 4981 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బాబుసింగ్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడి సిబ్బంది, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోట్‌పల్లిలో..

కోట్‌పల్లి(బంట్వారం): మండల కేంద్రంతోపాటు వివిధ పాఠశాలల్లో గురువారం నులిపురుగుల నివారణ మందులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.వెంకటరత్నం మాట్లాడుతూ, నులి పురుగుల మాత్రలు వేయించుకోవడం వల్ల విద్యార్థులకు శారీరకంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. కోట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు రుబెల్లా టీకాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఎస్ఎంసీ చైర్మన్ ఈశ్వర్, గ్రామస్తులు బందయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేటలో..

నవాబుపేట: మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు, అంగన్‌వాడి కేంద్రాలలో పిల్లలకు, విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను వేశారు. ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాలలోపు బాలబాలికలకు మధ్యాహ్న భోజనం తరువాత నులిపురుగుల నివారణ మాత్రలను వేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కోట్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో..

ఆడపిల్లలకు ప్రభుత్వం అండ: ఎమ్మెల్యే



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరావు

మోమిన్‌పేట: ప్రభుత్వం ఆడపిల్లలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే సంజీవరావు పేర్కొన్నారు. గురువారం మండలపరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాలల్లో వివాహాలు చేసుకున్న ఆడపిల్లల తల్లిదండ్రులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మొత్తం 23మందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల రక్షణకు ప్రభుత్వం ఎప్పటికపుడు చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామాలల్లో యువతీ యువకులను ప్రోత్సహిస్తూ ఉన్నత చదువులను అభ్యసించే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. తల్లిదండ్రులకు వివాహ సమయంలో భారం కాకుండా వధువు తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ వారి సంక్షేమంకు ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిఖితారెడ్డి, జడ్పీటీసీ లక్ష్మమ్మ, తహసీల్దార్ షహదబేగం, మోమిన్‌పేట సర్పంచ్ చంద్రయ్య పాల్గొన్నారు.

అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం..

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసేందుకు ఎమ్మెల్యే సంజీవరావు మోమిన్‌పేట మండల పరిషత్‌కు ఉదయం 11గంటలకు వచ్చారు. ఎమ్మెల్యే వచ్చిన సమయంలో మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఎవరు లేకపోవడంతో ఎక్కడికి వెళ్లారంటూ ఆరా తీసి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరును మార్చుకోవాలని హెచ్చరించారు. మున్ముందు ఇలాగే ఉంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.

'వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

- మలేరియా విభాగం జిల్లా ఇన్‌చార్జ్ అధికారి గంగప్ప



దోమల నివారణ మందులు చల్లుతున్న ఆశావర్కర్లు

మోమిన్‌పేట: గ్రామీణ ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా నివారణ అధికారి గంగప్ప సూచించారు. మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో ఇంటింటికి వెలుతూ నీటి నిల్వల పరిస్థితులపై ఆరా తీసారు. నీటి నిల్వలు ఉన్న డ్రమ్ములు, కుండీలు, తొట్టీలు, కుండీలు, పరిశీలించారు. మురుగు కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేశారు. నీటి నిల్వ ఉన్న ప్రదేశాలలో గాంబోడియా చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం నీటి పరిశుభ్రత ప్రతి ఇంట్లో జరుపుకోవాలన్నారు. నిల్వ నీటి వల్ల దోమల ఎక్కువ ఎదిగే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యతను ఇస్తూ వ్యాధులను తరిమివేయాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అధికారులు నవీన్‌కుమార్, సంతోష్, పలువురు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

బంట్వారం: మండల పరిధిలోని రొంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం తాండూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జాలిఫర్ హుస్సెన్ మాట్లాడారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామస్తులు సంగమేశ్, నర్సిములు, అనంత్‌రాం, విఠల్, మల్లేషం, లయన్స్ క్లబ్ సభ్యులు జహీర్ అహ్మద్, వరప్రసాద్, చంద్రశేఖర్, మురళికృష్ణ ఉన్నారు.

'రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి'

వికారాబాద్ అర్బన్: షెడ్యూల్ కులాల రుణాల కోసం 2017-18గాను ఈ నెల 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అందుకోసం టీఎస్ఓబీఎంఎంఎస్.సీజీజీ.జీఓవీ.ఐఎన్ అనే వెబ్‌సైట్‌లో అప్లై చేసుకోవాల్సిందిగా సూచించారు.

14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు

ధారూరు: మండలానికి 14వ ఆర్థిక సంఘం ద్వారా 25 గ్రామ పంచాయతీలకు రూ.1,61,58,770 మంజూరైనట్లు ఈవోపీఆర్డీ మున్నయ్య తెలిపారు.

'సమయానుకూలంగా బస్సులు నడిపించాలి'

మోమిన్‌పేట: వికారాబాద్ - సదాశివపేట రోడ్డు మార్గంలో సమయానుకూలంగా బస్సులు నడవక ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని విద్యార్థులు గురువారం మండల కేంద్రంలోని పాతబస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. విద్యార్థులు విద్యాబోధనకు ఆటంకం కలుగుతూ పాఠశాలలకు, కళాశాలలు వెళ్లలేకపోతున్నట్లు వాపోయారు. ఉదయం 7.30గంటల నుంచి రెండు గంటల సమయానికి పైగా వికారాబాద్ వైపు బస్సులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థులు రాస్తారోకో చేపట్టారు. దీంతో పలువురు ప్రయాణికులు ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకువెళ్లగా స్వయంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విద్యార్థులు విరమించారు.

గోధుమగూడలో వాటర్‌షెడ్ సమావేశం

ధారూరు: మండల పరిధిలోని గోధుమగూడ గ్రామంలో గురువారం వాటర్‌షెడ్ కార్యక్రమంపై అధికారులు ప్రజలతో సమావేశమయ్యారు. గ్రామంలో సామాజిక చిత్రపటం గీసి గ్రామ పరిధిలో ఉన్న వనరులను గుర్తించారు. అనంతరం జరిగిన సమావేశంలో డీఆర్‌డీవో ప్రాజెక్టు అధికారి జాన్సన్ పాల్గొని వాటర్‌షెడ్ కార్యక్రమాలపై వివరించారు. గ్రామంలో రూ.32లక్షలతో అభివృద్ధి పనులను చేపడతామని చెప్పారు. ఈ నిధులతో కొత్తగా రెండు నీటి కుంటల నిర్మాణం, ఒక వాటర్‌ప్లాంట్ షెడ్డును నిర్మిస్తామని మిగిలిన డబ్బులతో చెక్‌డ్యాంల నిర్మాణం చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ నిధుల నుంచి రూ.3లక్షలు స్వయం సహాయక మహిళ పొదుపు సంఘాలకు స్త్రీనిధి రుణాల మంజూరు కోసం కేటాయిస్తామని ఆయన తెలిపారు. పొలాలకు వెళ్లేందుకు పార్మేషన్ రోడ్డు నిర్మాణం పరిమాణాన్ని తగ్గించే విషయమై కలెక్టర్‌తో మాట్లాడతామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో సర్పంచ్ స్వరూప, వాటర్‌షెడ్ ప్రోగ్రాం అధికార వెంకట్‌రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి భవాని, స్థానిక నాయకులు తుకారాం, నర్సిములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

మోమిన్‌పేట: ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు యు.విఠల్ కోరారు. గురువారం తహసీల్దార్ షహదబేగంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2004 సెప్టెంబర్ 1 తరువాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు అప్పటి ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని అమలులోకి తీసుకురావడం శాపంగా మారిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దేవానాయక్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ దేవయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీను, రమేష్, సమ్మయ్య, రమేష్, రాజ్‌కుమార్, అశోక్, ప్రభు, ఎల్లయ్య, మొగులయ్య, పురుషోత్తం, దశమని, మేఘమాల, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలల్లో సీడ్ బాల్స్ తయారీ

బంట్వారం: మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థులు సీడ్‌బాల్స్‌ను తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జగ్నప్ప మాట్లాడుతూ అంతరించి పోతున్న అడవుల సంఖ్య పెంచడానికి 10 రకాల మొక్కల విత్తనాలను కలిపి సీడ్ బాల్స్ తయారు చేసి అడవులల్లో చల్లుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రప్ప, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సరళారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గోదాంలకు త్వరలో ఎలక్ట్రానిక్ తూకాలు

మోమిన్‌పేట: జిల్లాలో ఉన్న సివిల్ సప్లై గోదాంలకు త్వరలో ఎలక్ట్రానిక్ తూకాలను పంపిణీ చేయనున్నట్లు డీసీఎస్‌వో పద్మజారాణి వెల్లడించారు. గురువారం మండలంలోని సివిల్ సప్లై గోదాంను పరిశీలించి రేషన్ సరఫరా రవాణాపై ఆమె ఆరా తీసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ సరుకులను గ్రామాలలోకి తరలించేందుకు ఈనెల 28వ తేదీ డీడీలు చెల్లించాలని ఆమె సూచించారు. రేషన్ సరుకులు లబ్ధిదారులకు సకాలంలో అందే విధంగా డీలర్లు వ్యవహరించాలని ఆమె తెలిపారు. నూతన గోదాం నిర్మాణం కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ షహదబేగం, ఆర్ఐ రమేష్ పాల్గొన్నారు.

తపాలశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

వికారాబాద్ అర్బన్: ప్రస్తుత నాగరికత జీవనంలో ఉత్తరాలు రాయడం పూర్తిగా కనుమరుగైందని వికారాబాద్ సబ్ డివిజన్ తపాల అధికారి కేతజోయల్ అన్నారు. బుధవారం స్థానిక వివేకావాణి విద్యాలయంలో తపాల శాఖ ఆధ్వర్యంలో బాపూ నీవే నా స్ఫూర్తి అనే అంశాంతపై విద్యార్థులు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. తపాల ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు
జేఎల్‌బీ శాస్త్రి, ఏసీవో
9885228979

అడ్వర్టైజ్‌మెంట్స్ (ప్రకటనల) కొరకు
ఎం శివప్రసాద్
9985921387

మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తేవాలనుకుంటున్నారా!
ఆర్ఎం గిరీశ్వరస్వామి
9985411098

ఎవరి మాట వినరు

- రాజకీయ ఒత్తిళ్లు అసలే పట్టించుకోరు...
- రెవెన్యూ డివిజన్‌లో భారీ బదిలీలు
- అసిస్టెంట్ వీఆర్వో బదిలీపై వెళ్లలేక ఉద్యోగానికే రాజీనామా

తాండూరు : రెవెన్యూ శాఖలో ఓ ఉన్నతాధికారి పేరు చెబితే చాలు అధికారుల్లో గుబులు, అవినీతి అధికారుల్లో వణుకు. ఆ అధికారికి ఉన్నతాధికారులు ఎవరైనా ఆదేశాలు ఇస్తే పాటిస్తారు తప్పా ఇతర విషయాలు వినరు. ఇక రాజకీయ నాయకుల ఆదేశాలు అసలే పట్టించుకోరు. సమస్య ఏదైనా ఉంటే ఎవరి ప్రమేయం లేకుండా వెళితే కరుణిస్తారు. తాజాగా రెవెన్యూ శాఖలో భారీగా బదిలీలు చేశారు. బదిలీలు ఆపేందుకు కొందరు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. రెవెన్యూ అసిస్టెంట్ అధికారి ఒకరు బదిలీపై వెళ్లలేక అనారోగ్యం కారణంగా ఏకంగా ఉద్యోగానికే రాజీనామా చేశారు. ఇప్పటికే రెవెన్యూ ఉన్నతాధికారిని బదిలీ చేయాలని మంత్రి ప్రభుత్వానికి లేఖ రాసినా అధికారిని బదిలీ చేయకలేకపోయారు. ఇక్కడ పనిచేయని తహసీల్దార్లు కూడా బదిలీ చేయించుకున్నారు. తాజాగా బుధవారం తాండూరు డివిజన్‌లో పలు రెవెన్యూ అధికారులపై బదిలీ వేటు వేశారు. అందులో కొంత మంది లాంగ్‌స్టాండింగ్ పనిచేయడం, కొందరు ఆరోపణలు ఎదుర్కోవడంతో బదిలీ చేసి తక్షణమే రిలీవ్ కావాలని ఆదేశించారు. తాండూరు డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ పెద్దేముల్ మండలానికి, పెద్దేముల్ డిప్యూటీ తహసీల్దార్ ధనంజయను తాండూరు మండలానికి బదిలీ చేశారు. తాండూరు ఆర్ఐ లలితను యాలాల మండలానికి, మరో ఆర్ఐ వైదొద్దీన్ పెద్దేముల్ మండానికి, పెద్దేముల్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవిని తాండూరు మండలంలోకి బదిలీ చేశారు. యాలాల మండల డిప్యూటీ తహసీల్దార్ తారయ్యను బషీరాబాద్‌కు, బషీరాబాద్ తహసీల్దార్ భరత్‌గౌడ్ యాలాలకు బదిలీ చేశారు.

వీఆర్వోల బదిలీలు

తాండూరు మండలం బెల్కటూర్‌కు చెందిన వీఆర్వో రాములు కొడంగల్ మండలం అంగడి రాయిచూర్‌కు జినుగుర్తి వీఆర్వో మధుసూదన్‌ను రావులపల్లికి, మల్కాపూర్ వీఆర్వో ఆగయ్య యాలాల మండలం తిమ్మాయిపల్లికి, చెంగోల్ వీఆర్వో అంజయ్యను బొంరాస్‌పేట్ మండలం దుద్యాల వీఆర్వోగా కొత్తాపూర్‌లో వీఆర్వోగా పనిచేస్తున్న బుగ్గన్న, బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్లకు బషీరాబాద్ వీఆర్వోగా పనిచేస్తున్న శీనును కొడంగల్ మండలం రుద్రారంకు బదిలీ చేయగా, అక్కడవీఆర్వోగా పనిచేస్తున్న రాఘవేందర్‌రెడ్డి బషీరాబాద్ వీఆర్వోగా రానున్నారు. పెద్దేముల్ మండలం కందనెల్లి వీఆర్వోగా పనిచేస్తున్న సుదర్శన్ దౌల్తాబాద్ మండలం చంద్రకల్‌కు గాజీపూర్ వీఆర్వో చంద్రశేఖర్‌ను బొంరాస్‌పేట్ మండలం లగచర్లకు అఖ్కిచర్ల వీఆర్వో నర్సింహులును బొంరాస్‌పేట్ మండలంకు, రేగొండి వీఆర్వో హనీఫ్‌ను దౌల్తాబాద్ మండలం బాలంపేట్‌కు, గోపాల్‌పూర్ వీఆర్వో నగేష్‌ను యాలాల మండలం నాగసముందర్‌కు బదిలీ చేశారు.

అసిస్టెంట్ వీఆర్వో ఉద్యోగానికి రాజీనామా

తాండూరు మండలం చంద్రవంచ అసిస్టెంట్ వీఆర్వోగా పనిచేస్తున్న మాణిక్‌రెడ్డి అనారోగ్య కారణం వల్ల బదిలీపై వెళ్లలేక ఉద్యోగానికి రాజీనామా చేశారు. మరో రెండేళ్లలో పదవీ విరమణ పొందనున్న మాణిక్‌రెడ్డి ఉద్యోగానికి రాజీనామా చేయడం విశేషం.

కాకి లెక్కలకు..చెక్

- ప్రతి మొక్కకూ పక్కాగా లెక్క
- హరితహారం మొక్కలకు జియోట్యాగింగ్
- ట్యాగింగ్‌లో 18వ స్థానంలో జిల్లా



(ఆంధ్రజ్యోతి, వికారాబాద్) రాష్ట్రాన్ని పచ్చని తెలంగాణగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కకు లెక్క ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది. కొందరు వ్యక్తిగతంగా మొక్కలు నాటుతూ ఉంటే, మరికొందరు సామూహికంగా మొక్కలు నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే రెండు విడతల హరితహారం చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం గతనెల 12వ తేదీన మూడవ విడత హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గత రెండు విడతల్లో హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలకు సంబంధించి సరైన లెక్కలు లేవు. నాటిన మొక్కలు ఎన్ని ...? వాటిలో బతికిన మొక్కలు ఎన్ని అనే సరైన వివరాలు అధికారుల వద్ద లేవు. జిల్లాలో మొదటి, రెండవ విడతల హరితహారం కింద నాటిన మొక్కల వివరాలు, వాటిలో బతికిన మొక్కల సమాచారం పక్కాగా లేదు. ఇలాంటి పరిస్థితులు ఇతర జిల్లాల్లోనూ నెలకొన్నాయి. నాటిన మొక్కలకు సంబంధించి ఇక కాకి లెక్కలు కాకుండా నాటిన ప్రతి మొక్కకు పక్కా లెక్కా ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కలకు జియో ట్యాగింగ్ చేస్తున్నారు. గూగుల్ మ్యాప్‌తో ఆయా ప్రాంతాలను అనుసంధానం చేస్తూ ప్రాంతాల వారీగా మొక్కలను ట్యాగింగ్ చేస్తున్నారు. నాటిన మొక్కలను జియో ట్యాగింగ్ చేయడం ద్వారా మొక్క మొక్కకు లెక్క ఉంటుంది. అంతేకాకుండా మొక్కలను సంరక్షించే విషయంలో జవాబుదారీతనం పెరగనుంది. తద్వారా నాటిన మొక్కల్లో చాలా వరకు బతకడానికి అవకాశం ఉంది. ఇదిలా ఉంటే, మూడవ విడత హరితహారం కింద వికారాబాద్ జిల్లాలో 1.25 కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటి వరకు 36.15 లక్షల మొక్కలు నాటారు. ఇంత వరకు 4961 స్థలాల్లో నాటిన 8,63,939 మొక్కలకు జియో ట్యాగింగ్ పూర్తి చేశారు. హరితహారం మొక్కలను జియో ట్యాగింగ్ చేయడంలో వికారాబాద్ జిల్లా 18వ స్థానంలో కొనసాగుతోంది.

కాకి లెక్కలకు చెక్ ...

రెండు విడతల హరితహారం కార్యక్రమంలో జిల్లాలో ఎన్ని మొక్కలు నాటారు, నాటిన మొక్కల్లో ఎన్ని బతికాయనే పక్కా సమాచారం అధికారుల వద్ద అందుబాటులో లేదు. మొక్కలు నాటాలని ఉన్నతాధికారులు లక్ష్యం నిర్దేశించడంతో మొక్కలు నాటకున్నా ... నాటినట్లు రికార్డుల్లో నమోదు చేసుకున్నారు. అయితే ఇలాంటి కాకి లెక్కలకు చెక్ పెట్టాలనే ఉద్దేశ్యంతో నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మొక్కలు నాటిన ప్రాంతాలను, మొక్కలను జియో ట్యాగింగ్ చేయడం ద్వారా కాకి లెక్కలకు చెక్ పడనుంది. అంతే కాకుండా నాటిన మొక్కల పరిస్థితిని కూడా ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్ ద్వారా తెలుసుకోవచ్చు.

2018 నాటికి 'కాగ్నా' బ్రిడ్జి కం బ్యారేజీ

- 25 ఫీట్ల ఎత్తులో నిర్మాణ పనులు
- అధునాతన రిగ్గింగ్ మిషన్ల ద్వారా పనులు
- పాత వంతెన కెనాళ్ల మూసివేతకు నిర్ణయం
- తాండూరు కాగ్నానదిలో పెరగనున్న నీటి మట్టం



కాగ్నానదిలో ప్రవహిస్తున్న వర్షపు నీరు(ఫైల్)

తాండూరు: తాండూరు-కొడంగల్ రోడ్డు మార్గంలో కూలిన ఆర్అండ్‌బీ వంతెన నిర్మాణం 2018 ఆగస్టు నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. సెప్టెంబర్ 2016లో భారీ వర్షం కురియడంతో వంతెనపై నుంచి నీరు ఉధృతంగా ప్రవహించడం వల్ల పురాత నమైన ఈ వంతెన కూలిన విషయం విదితమే. జాతీయ రహదారికి లింక్ ఉన్న తాండూరు-కొడంగల్ రోడ్డు కాగ్నానదిపై ఉన్న వంతెన కూలడం వల్ల 15 రోజుల పాటు రాకపోకలు స్తంభించిపోయి ప్రజలు వాహనారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో నాపరాయి ముక్కలు వేసి తాత్కాలికంగా కాగ్నానదిపై రోడ్డు వేశారు. ఈ సీజన్‌లో భారీ వర్షం కురిస్తే తాత్కాలిక వంతెన కూలిపోయే అవకాశం ఉంది. రూ.16కోట్ల వ్యయంతో బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణానికి రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, మహేందర్‌రెడ్డి శంకుస్థాపనలు పూర్తి చేశారు. కాంట్రాక్టు దక్కించుకున్న ఎంసీఎస్ఆర్ కంపెనీ అనుమతి లేని కాగ్నా నది ఇసుక వాడకంపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు కాంట్రాక్టర్‌పై కేసు నమోదైంది. ఈ వ్యవహారంతో పనుల స్పీడ్‌కు బ్రేక్ పడింది. బ్రిడ్జి కం బ్యారేజీ ని ఇసుక లెవల్ నుంచి 7ఫీట్ల ఎత్తు పెంచి నిర్మించనున్నారు. బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణంకోసం 6 ఎకరాల భూ సేకరణను రెవెన్యూ శాఖ చేపట్టింది. బ్రిడ్జి కం బ్యారేజీ కోసం డ్రిల్ రిగ్గింగ్ అధునాతన టెక్నాలజీ మిషన్‌ను వైజాక్ నుంచి తెప్పించారు. 70 మీటర్ల లోతు, 6ఫీట్ల వెడల్పు గోతిని తవ్వే ఈ మిషన్‌తో పనులు ఊపందుకున్నాయి. వంతెన కోసం 64పిల్లర్లు ఏర్పాటు చేయబోతుండగా, అందులో 4పిల్లర్లు ఇప్పటికే ఏర్పాటు చేశారు. కాంట్రాక్టు వ్యవధి ఈ ఏడాది డిసెంబర్ వరకే ఉండగా అప్పటి వరకు పనులు పూర్తి జరిగే అవకాశం కనిపించడం లేదు. 2018 డిసెంబర్ వరకు గడువు పెంచే అవకాశాలు ఉన్నాయి. బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణం పూర్తి జరిగితే అధిక వర్షాలు కురిసి 25 ఫీట్ల బ్రిడ్జి పై నుంచి నీరు ప్రవహిస్తేనే పాత తాండూరు వైపు నీరు ప్రవహించే అవకాశం ఉంది. పాత తాండూరు పంప్‌హౌస్ వద్ద ఇదివరకే చెక్ డ్యాం నిర్మాణం జరిగినందున భవిష్యత్తులో బషీరాబాద్, నవాంద్గి, ఇందర్‌చెడ్ లోహడ్ ప్రాంతం మల్కెడ్ కర్ణాటక రాష్ట్రం మీదుగా భీమా నదిలో కలిసే అవకాశం లేదు. గతంలో తాండూరులో చెక్ డ్యాం లేని కారణంగా తాండూరు కాగ్నా నది మీదుగా ప్రవహించే నీరు కర్ణాటకకు వెళ్లేది. చెక్ డ్యాం నిర్మాణంతోపాటు ఆర్అండ్‌బీ బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణం పనులు పూర్తి జరిగితే పెద్ద ప్రవాహమే వస్తే తప్పా కర్ణాటకకు నీరు ప్రవహించదు. కాగ్నానదికి ఆనుకుని ఉన్న 2 కిలో మీటర్ల పొడవు వ్యవసాయ బోరు భూములన్నింటికీ నీటి మట్టం పెరగనుంది. కొత్త వంతెన నిర్మాణం తర్వాత పురాతన వంతెనకు సంబంధించి 90కెనాల్స్‌ను మూసివేయనున్నారు. భారీ వర్షం కురిస్తే 15 ఫీట్ల మేరకు వాగుపొంగి పొర్లి ప్రవహిస్తుంది. 25ఫీట్ల ఎత్తులో కొత్త వంతెన నిర్మాణం జరుగుతున్నందున కర్ణాటకకు నీరు ప్రవహించే అవకాశం లేదు.

కిసాన్‌మిత్ర ఫిర్యాదుల పరిష్కారంలో

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- హరితహారం లక్ష్యాలు సాధించాలి
- సమీక్షలో జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్



ఎంపీడీఓ నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న కలెక్టర్

మర్పల్లి : హరితహారం, కిసాన్‌మిత్ర పైన వచ్చే ఫిర్యాదుల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కఠినమైన చర్యలు ఉంటాయని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ హెచ్చరించారు. గురువారం మర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో తప్పని సరిగా 40 వేల మొక్కలు నాటించాలన్నారు. మండలంలో 7.60 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యాన్ని నిర్దేశిస్తే కనీసం 2 లక్షల మొక్కలు కూడా దాటలేదని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. హరితహారం లక్ష్యం సాధించే దిశగా ప్రతి శాఖ అధికారి చొరవ చూపాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో, ప్రభుత్వ స్థలాల్లో, గ్రామ పంచాయతీ ఆవరణల్లో మొక్కలు నాటించాలని ఆదేశించారు. పాఠశాలల్లో మొక్కలు నాటితే పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి ఒక మొక్కను బతికించుకునే అవకాశం ఉంటుందని, ఒక్కో విద్యార్థి కుటుంబం 5 మొక్కలు నాటే విధంగా అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. వర్షాలు కురుస్తున్నందున వెంటనే కూలీలతో గుంతలు తీయించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె పేర్కొన్నారు. చెరువులు, కుంటల వద్ద ఈత మొక్కలను అధికంగా నాటించాలన్నారు. కిసాన్‌మిత్ర హెల్ప్‌లైన్‌కు వచ్చే ఫిర్యాదుల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహించకుండా అధికారులు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, ఫిర్యాదులు స్వీకరించిన వారంలోగా ఆ సమస్యలు పరిష్కారం కావాలని ఆమె ఆదేశించారు. కిసాన్‌మిత్రలో వచ్చిన ఫిర్యాదులపైన కొందరు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాంటి అధికారుల పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. కొత్త జిల్లాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల నుంచి వచ్చే సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేయాలని ఆమె సూచించారు. తమ గ్రామంలో సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజల్లో అపోహ వచ్చిందని, అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తే ప్రతి గ్రామానికి కలెక్టర్ రావాల్సిన అవసరం ఉండదని ఆమె చెప్పారు.

మర్పల్లి ఆసుపత్రిలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలి

మర్పల్లి ఆసుపత్రిలో అంబులెన్స్ లేక పేదవారికి సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉన్నాయని మర్పల్లి ఎంపీటీసీ ఫసియొద్దీన్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానికంగా 108 అంబులెన్స్ లేదని, చుట్టుపక్కల నుంచి వచ్చే గ్రామాల ప్రజలు మెరుగైన చికిత్స కోసం వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని ప్రైవేటు వాహనాలు ఆశ్రయించే పరిస్థితి ఏర్పడిందని, మర్పల్లి ఆసుపత్రిలో అంబులెన్స్‌ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతుల ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నర్సింములు, ఈవోపీఆర్డి అశోక్, ఏవో వసంత, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఇసుకాసురులు



ఇసుక తరలింపు కోసం ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక మార్గం

బషీరాబాద్ : తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో గల కాగ్నా నదిలో అక్రమార్కులు తెల్లవార్లు ఇసుక జాతర చేస్తున్నారు. ఎస్కావేటర్లతో పెద్ద ఎత్తున ఇసుక డంప్‌లు చేసి ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణాకు రెండు రాష్ట్రాల నాయకుల హస్తం ఉన్నట్లు పలు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రతిరోజు వందల సంఖ్యలో ఇసుక అక్రమ రవాణా దందా కొనసాగుతున్నా ఇరు రాష్ట్రాల అధికారులు మాత్రం తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమార్కులు మాత్రం ప్రతిరోజు రూ.లక్షలు గడిస్తూ భారీ మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. వికారాబాద్ జిల్లా తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన బషీరాబాద్ మండలం గంగ్వార్, క్యాద్గీర గ్రామాల మధ్య కాగ్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక దోడిపీ జోరందుకుంది. ఇక్కడి సరిహద్దులో పోతుగంటి మీదుగా కర్ణాటకకు చెందిన అక్రమార్కులు కొందరు ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు. కాగ్నానదిలోకి ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటుచేసుకుని పెద్ద ఎత్తున ఎస్కావేటర్ల ద్వారా ఇసుక తవ్వకాలు జరిపి డంప్‌లు వేసి అక్కడి నుంచి టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్ల ద్వారా తెల్లవార్లు ఇసుక దంధా కొనసాగిస్తున్నారు. ఈ తతంగం గత నెల రోజులకు పైగానే జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇసుక అక్రమ రవాణా విషయంలో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన బడా రాజకీయ నాయకుల హస్తం ఉన్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దీంతోనే పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా ఆ దరిదాపుల్లోకి కూడా అధికారులు వెళ్లేందుకు సాహసించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఇక్కడి ప్రాంతంలో బషీరాబాద్ రెవెన్యూ, పోలీసు అధికారులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఇక్కడి నది ప్రాంతాన్ని సంయుక్తంగా వెళ్లి పరిశీలించారు. కాగ్నానది తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు ఏ మేరకు వస్తుందనే హద్దులు తేల్చి జెండా కర్రలు ఏర్పాటు చేశారు. ఈ హద్దులను సైతం అక్రమార్కులు తొలగించి తెలంగాణ కాగ్నా నది పరివాహక ప్రాంతంలోకి వచ్చి ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు. అప్పట్లో వాగులోంచి కర్ణాటక ప్రాంతానికి వెళ్లే మార్గానికి పోలీసులు గోడ కట్టించినా అక్రమార్కులు గోడను తొలగించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ఈ అక్రమ రవాణా దందాను రోజు చూస్తున్న తెలంగాణ ప్రాంత స్థానిక గ్రామాల రైతులు ఇక్కడి స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇటీవల తాండూరు సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్ ఇసుక దోపిడీ జరుగుతున్న విషయం తెలుసుకుని ప్రతి రోజు రాత్రిళ్లు వీఆర్‌ఏలను నియమించడంతో కొన్ని రోజులు అక్రమ రవాణా నిలిచిపోయినా మళ్లీ ఊపందుకుందని రైతులు పేర్కొంటున్నారు. కాగ్నానదిలో ఎస్కావేటర్లతో మైనింగ్ తరహాలో తవ్వకాలు జరిపి ఇసుకను తరలిస్తుండటంతో కాగ్నాచుట్టు పక్కల గల బోరుబావుల్లో నీటి మట్టం తగ్గిపోయి నీరు పైకి రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షా కాలం అయినప్పటికీ ఇసుక అక్రమ రవాణా మూలంగా బోర్లలో నీరు ఇంకిపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. సంబంధిత జిల్లా కలెక్టర్లు స్పందించి రెండు రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణాకు కళ్లెం వేయాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

కాపలా మధ్య ఇసుక తరలింపు..

బషీరాబాద్ మండల సరిహద్దులో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా కట్టుదిట్టమైన కాపలా మధ్య కొనసాగుతుంది. ఇప్పటికే లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను మైనింగ్ తరహాలో తవ్వి తరలించుకుపోయారు. ఇక్కడి కాగ్నా నది ఇసుక తరలింపు ప్రాంతాన్ని పరిశీలిస్తే పెద్ద ఎత్తున ఎస్కావేటర్లతో గోతులు తవ్వి ఇసుక తరలించుకుపోవడంతో నది పరివాహక ప్రాంతం ప్రమాదభరితంగా మారింది. ఇసుక అక్రమానికి పాల్పడే అక్రమార్కులు తెలంగాణ, కర్ణాటక కాగ్నానది ఒడ్డుపైన ఇరువైపులా తమ మనుషులను కాపలాగా పెట్టి ఇసుక తవ్వకాలు జరుపుతునట్లు స్థానిక రైతులు అంటున్నారు. ఇసుక తవ్వకాలు జరుపుతున్న సమయంలో అటుగా ఎవరైనా వస్తున్నట్లు కనిపిస్తే కాపలాదారుల సైగలతో అక్కడి నుంచి అక్రమ తవ్వకం దారులు వాహనాలతో పారిపోతున్నారు. వీరిని అడ్డుకునే ప్రయత్నం చేస్తే దాడులకుసైతం వెనుకాడటం లేదని రైతులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పిల్లల్లో బలహీనత

- 6 నెలల నుంచి 6ఏళ్లలోపు పిల్లలపై అధ్యయనం
- 61.43శాతం మంది తక్కువ బరువు
- పౌష్టికాహారలోపమే ప్రధాన కారణం
- 20.85శాతం పిల్లల్లో అతి బలహీనత
- చేవెళ్ల పరిధిలో 68.63శాతం పిల్లలకు ..
- ఇబ్రహీంపట్నంలో పిల్లల ఆరోగ్యం భేష్

(ఆంధ్రజ్యోతి,రంగారెడ్డి జిల్లా ప్రతినిధి) జిల్లాలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. పౌష్టికాహారం, ఇతర ఆరోగ్య కారణాల వల్ల జిల్లాలో సగం మందికిపైగా పిల్లలు బలహీనంగా ఉన్నట్లు అధ్యాయనంలో తేలింది. ఆరు నెలల నుంచి ఆరేళ్ల వయసుగల పిల్లల బరువును ఇటీవల పరిశీలించగా ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలు రకాల కారణాల వల్ల సాధారణం కంటే 61.43శాతం మంది పిల్లలు బరువు తక్కువగా ఉన్నట్లు తేలింది. పౌష్టికాహారమే కాకుండా ఆరోగ్యపరమైన సమస్యలతో అనేక మంది పిల్లలు బరువు తగ్గుతున్నట్లు తెలిసింది. మాత, శిశు సంరక్షణ కోసం సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసీడీఎస్) ద్వారా జిల్లాలోని 27 మండలాల్లో ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద మొత్తం 1600 అంగన్‌వాడీ కేంద్రాలు జిల్లాలో పనిచేస్తున్నాయి. ఇందులో 1368 మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు కాగా 232 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు, గర్భిణులకు, పాలిచ్చు తల్లులకు అనుబంధ పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు. రేఫరల్ సర్వీసులు. ఆహార ఆరోగ్య విద్య సేవలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా చిన్న పిల్లల ఆరోగ్యం పర్యవేక్షణకు ప్రతి నెలా వైద్య, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా తరుచూ పిల్లల బరువును తూచి వారి పెరుగుదల పర్యవేక్షిస్తారు. పిల్లలకు పోషణ సలహాలు ఇవ్వడం, టీకాలు ఇవ్వడం చేస్తారు. ఇటీవల అధికారులు జిల్లా వ్యాప్తంగా ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు ఉన్న 1,44,046 మంది పిల్లలకు సంబంధించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి బరువు పరిశీలించారు. వీరిలో కేవలం 38.57శాతం మంది మాత్రమే సాధారణ, అంత కంటే ఎక్కువ బరువు ఉన్నట్లు తేలింది. ఇందులో బాలురు 37.12శాతం సాధారణ బరువు ఉండగా 40.07శాతం బాలికలు సాధారణ బరువు ఉన్నారు. అలాగే సాధారణం కంటే కొంచెం తక్కువగా 16.58శాతం మంది పిల్లలు ఉన్నారు. ఇందులో బాలురు 17.31శాతం , బాలికలు 15.82శాతం తక్కువ ఉన్నారు. ఇక అతి తక్కువ బరువు ఉన్న పిల్లలు 20.85శాతం మంది ఉన్నారు. ఇందులో 23.08శాతం బాలురు. 23.97శాతం బాలికలు ఉన్నారు. మొత్తం మీద పౌష్టికాహారలోపం వల్ల సాధారణం కంటే 61.43 శాతంమంది పిల్లలు అతి తక్కువ బరువు ఉన్నట్లు తేలింది. అలాగే పౌష్టికాహారం లోపం కారణంగా కాకుండా ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా బలహీనంగా ఉన్నావారు 24శాతం మంది ఉన్నారు. ఇందులో 22.49శాతం బాలురు. 25.57శాతం బాలికలు ఉన్నారు.

చేవెళ్లలో అతి తక్కువ

జిల్లాలోని ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో సర్వేనిర్వహించగా ఇందులో చేవెళ్ల ప్రాజెక్టు పరిధిలో పిల్లల ఆరోగ్య పరిస్థితులు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలో 18,255 మంది పిల్లలు ఉండగా ఇందులో కేవలం 8.6శాతం మంది పిల్లలు మాత్రమే సాధారణ బరువు ఉన్నట్లు తేలింది. సాధారణ బరువు కంటే కొద్దిగా తక్కువగా 10.25శాతం మంది పిల్లలు ఉన్నారు. మిగతా వారంతా కూడా బలహీనంగా ఉన్నారు. ఇక్కడ అత్యధికంగా 68.63శాతం మంది పిల్లలు అతి తక్కువ బరువు ఉన్నట్లు తేలింది.

దాదాపు వీరంతా బాలికలే కావడం గమనార్హం. ఇక ఆమన్‌గల్లు ప్రాజెక్టు పరిధిలో ఆరోగ్యపరమైన కారణాలతో సుమారు 48.26శాతం మంది పిల్లలు బలహీనతగా ఉన్నారు. అంటే . దాదాపు సగం మంది పిల్లలు పౌష్టికాహారం కాకుండా ఆరోగ్యపరమైన సమస్యలు అంటే వ్యాధులు, రోగాల కారణంగా అతి బలహీనంగా ఉన్నారు. దీనిపై అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉంటే ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు పరిధిలో పిల్లల ఆరోగ్య పరిస్థితి బాగున్నట్లు తేలింది. ఇక్కడ 63.39శాతం మంది పిల్లలు సాధారణ బరువు ఉన్నారు. సాధారణ కంటే కొంచెంత తక్కువగా 19.29శాతం మంది ఉన్నారు. కేవలం 6.17శాతం మంది పిల్లలు మాత్రమే అతి బలహీనంగా ఉన్నారు.

16 నుంచి మేడ్చల్ స్కూల్ గేమ్స్

46 క్రీడాంశాల్లో పోటీలు ● అండర్ 14, 17 పిల్లలకు అవకాశం ● నెల రోజుల పాటు క్రీడలు

(రంగారెడ్డి అర్బన్) : ఈనెల 16వ తేదీ నుంచి నెల రోజుల పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ స్టేడియాల్లో 46 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ సీకే సత్యనారాయణ తెలిపారు. దీనికి సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు వివరించారు. అండర్-14, 17 సంవత్సరాల బాల బాలికలు ఈ పోటీల్లో పాల్గొనాలని చెప్పారు. ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉదయం 9 గంటలకు పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. వివరాల కోసం 9505770867 సంప్రదించాలని కోరారు.

తేది	క్రీడాంశం	వేదిక
ఆగస్టు 16	జూడో, స్మిమ్మింగ్, టేబుల్ టెన్నిస్,	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 17	హ్యాండ్‌బాల్,	ఎన్ఎస్ఎస్‌కే హైస్కూల్, ఫిరోజ్‌గూడ
ఆగస్టు 17	టెన్నిస్‌కాయిట్	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 18	సైక్లింగ్‌రగ్బీ	సంఘీస్కూల్స్, సంఘీనగర్
ఆగస్టు 18	రగ్బీ	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 19	రైఫిల్ షూటింగ్,	జీఎఫ్‌జి ట్రైనింగ్ సెంటర్, తిర్మలగిరి
ఆగస్టు 19	స్క్వాష్	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 21	కిక్‌బాక్సింగ్, రోప్‌స్కిప్పింగ్, కరాటే	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 21	యోగా	సిద్దార్థ పబ్లిక్‌స్కూల్, బోడుప్పల్
ఆగస్టు 22	బాక్సింగ్, స్కై మారల్ ఆర్ట్స్	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 22	వెయిట్ లిఫ్టింగ్	లాలాగూడ గ్రౌండ్స్, లాలపేట
ఆగస్టు 23	చెస్	జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కుషాయిగూడ
ఆగస్టు 23	నెట్‌బాల్	జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శామీర్‌పేట
ఆగస్టు 23	టెన్నిస్ వాలీబాల్	జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కుషాయిగూడ
ఆగస్టు 24	టగ్-ఆఫ్-వార్, సాఫ్ట్ టెన్నిస్	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 26	సిల్‌బామ్, జీత్‌కున్‌డో, టైక్వాండో	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 28	క్యారమ్స్, టెన్నిస్ బాల్ క్రికెట్, టగ్జమార్షల్‌ఆర్ట్స్	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 28	బాస్కెట్‌బాల్	సిల్వర్ వోక్స్ స్కూల్, బాచుపల్లి
ఆగస్టు 29	లాన్‌టెన్నిస్	డీఆర్ఎస్ గ్రౌండ్, థామస్ స్కూల్, నేరేడ్‌మెట్
ఆగస్టు 29	త్రోబాల్	జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కుషాయిగూడ
ఆగస్టు 30	ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, ఫెన్సింగ్, ఫుట్‌బాల్,	సేపక్ టక్ర తెలంగాణ స్పోర్ట్స్‌స్కూల్ హాకీంపేట్
ఆగస్టు 31	హాకీ	ప్రబోదనంద హైస్కూల్, ఘట్‌కేసర్
సెప్టెంబర్ 1	బీచ్‌వాలీబాల్, టంగ్‌సూ-డో, టేక్బింగ్ట్	జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుషాయిగూడ
సెప్టెంబర్ 6	కుస్తీపోటీలు	గచ్చిబౌలి స్టేడియం
సెప్టెంబర్ 7	సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్	ప్రభుత్వ పాఠశాల మౌలాలి

సమస్యలు పరిష్కరించాలని
టాటా సంస్థల ఎదుట ధర్నా

ఆదిభట్ల: రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల టాటా సంస్థలలో పని చేసే ఉద్యోగులు గురువారం విధులను బహిష్కరించి సంస్థ ముందు ధర్నాకు దిగారు. వివరాలలోకి ఇబ్రహీంపట్నం మండలం ఆదిభటలోని టాటా సంస్థలైన అడ్వాన్స్ సిస్టం టాటా లాకిన్ మాటిన్ టాటా ఏరో స్పేస్ సంస్థలలో పని చేస్తూన్న ఉద్యోగులకు పని గంటలు అధికంగా చేయిస్తూ సరైన జీతం ఇవ్వటం లేదని యాజమాన్యం అనేక రకాలుగా వేధింపులకు గురిచేస్తుందని వివిధ విభాగాలలో పనిచేస్తూన్న దాదాపుగా ఐదోందల మంది ఉద్యోగులు టాటా ఏరో స్పేస్ సంస్థ ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు కార్యక్రమంలో రాజ్ కుమార్, పాల్గోన్నారు. కాగా టాటా సంస్థ ముందు మందల సంఖ్యలో ఉద్యోగులు ఒక్క సారిగా ధర్నాకు దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం వరకు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన కార్మీకులు డిమాండు పరిస్కరించే వరకు విధుల్లోకి చేరేది లేదని తెలిపారు.

దలైలామాని కలిసిన
ఎంపీ విశ్వేశ్వరరెడ్డి

ఆంధ్రజ్యోతి, న్యూఢిల్లీ: దేశరాజధానిలో జరిగిన 'హార్ట్‌ఆఫ్ హ్యాపీనెస్'లో పాల్గొన్న బౌద్ధగురువు దలైలామాను టీఆర్ఎస్ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి కలిశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో భారత్, చైనా సరిహద్దుల దగ్గర పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, రెండు దేశాల ప్రజలు ఆనందంగా ఉంటేనే అక్కడ ప్రశాంతత నెలకొంటుందని దలైలామా వెల్లడించారని ఎంపీ వివరించారు.

ఆంధ్రజ్యోతి
9
తాండూరు
వికారాబాద్, శుక్రవారం 11 ఆగస్టు 2017
తాండూరు । తాండూరు రూరల్ । పెద్దేముల్ । బషీరాబాద్ । యాలాల

స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ సెలక్షన్స్

పెద్దేముల్: మండల కేంద్రంలో గురువారం తెలంగాణ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ సెలక్షన్స్ ట్రయల్స్ నిర్వహించారు. పెద్దేముల్ జోనల్ కార్యదర్శి రాధాక్రిష్ణ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 విభాగంలో ఈ సెలక్షన్స్ జరిగాయి. పెద్దేముల్, కోట్‌పల్లి, ధారూర్ మండలాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు సెలక్షన్స్‌లో పాల్గొన్నారు. అండర్-14లో 12 మంది, అండర్-17లో 12 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరంతా వికారాబాద్‌లో జరిగే ఇంటర్ జోనల్ సెలక్షన్స్‌లో పాల్గొంటారని రాధాక్రిష్ణ చెప్పారు.

రూ.కోటితో మండల పరిషత్ భవన నిర్మాణం



కొనసాగుతున్న భవన నిర్మాణ పనులు

తాండూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం మండల పరిషత్ భవనాల నిర్మాణానికి కన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ బిల్డింగ్ పథకం పేరిట రూ.1కోటి నిధులు మంజూరు చేయడంతో భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు తాండూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి హాయంలో నిర్మించిన భవనమే ప్రస్తుతం కొనసాగుతుంది. ఈ భవనం 1964లో నిర్మించడంతో మండల పరిషత్ కార్యాలయ భవనం కొంతమేర శిథిలావస్థకు చేరుతుంది. వర్షాలు కురిస్తే భవనం అక్కడక్కడ కురుస్తుంది. దీంతో విలువైన ఫైళ్లు, కాగితాలు, ఇతర వస్తువులు నీటితో తడిసిపోతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన ఎంపీపీ కె.లక్ష్మమ్మ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డిని కోరారు. మండల పరిషత్ పాలకవర్గం సభ్యులంతా కలిసి తీర్మానించి జిల్లా పరిషత్ అధికారులకు నివేదించారు. దీంతో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, మంత్రి మహేందర్‌రెడ్డి మండల పరిషత్ భవన నిర్మాణానికి అసిస్టెంట్ ఎంపీపీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ బిల్డింగ్ పేరున చొరవ తీసుకుని రూ.1కోటి నిధులు మంజూరు చేశారు. దీంతో మండల పరిషత్ భవన నిర్మాణానికి మంత్రి మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. చేపట్టిన పనులు కూడా 60శాతం మేరకు పూర్తయ్యాయి. జీ ప్లస్ వన్ విధానంలో ఈ భవన నిర్మాణం జరుగుతుంది. ఈ భవనం గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఎంపీపీ, ఎంపీడీవో గదులతోపాటు స్టాఫ్ రూం, మీటింగ్ హాల్ నిర్మిస్తున్నారు. మొదటి అంతస్తులో మీటింగ్ హాల్‌తోపాటు సిబ్బంది కోసం మరోవిశాలమైన గది నిర్మిస్తున్నారు. అయితే మరో కొద్ది రోజుల్లో ఈ భవనం పూర్తయ్యే దశకు చేరుకుంది. త్వరలో నూతన భవనం అందుబాటులోకి రానున్నట్లు అధికారులు తెలిపారు.

పనులు పూర్తయ్యేలా చర్యలు..



తాండూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రూ.కోటితో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను నెలాఖరులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాము. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాము. ఇప్పటివరకు 60శాతం భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ నెలాఖరులోగా భవనాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతున్నాం.

– గోపినాథ్, పీఆర్ డీఈ

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని నిరసన

పెద్దేముల్: ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని కళాశాల తరగతులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మండలశాఖ అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడం వల్ల పేద, మధ్యతరగతికి చెందిన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మండలశాఖ ఉపాధ్యక్షుడు శేఖర్, ప్రధానకార్యదర్శి బి.నర్సిములు, నాయకులు అరవింద్, డివై.ప్రసాద్, సిహెచ్.వెంకట్, చందు, గోపి, మహేష్, శ్రీను, క్రిష్ణవంశీ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా



ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించిన నాయకులు

బషీరాబాద్: ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ల కేటాయింపుపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ, ధర్నా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌక్ నుంచి మాజీ మంత్రి కుమారుడు ఎం.నరేష్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ మండలంలో 16 పంచాయతీలు, 32 రెవెన్యూ గ్రామాలుండగా, 31 యూనిట్లు కేటాయించడం ఏమిటంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. మండల వ్యాప్తంగా చూసుకుంటే 7వేల ఎస్సీ జనాభా ఉందని, అరకొరగా ఎస్సీలకు యూనిట్లు మంజూరు చేయడంపై ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఒక్కో గ్రామంలో కనీసం 10 మందికైనా ఎస్సీ కార్పొరేషన్ యూనిట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాలో జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి రాజరత్నం, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఖాలెద్, నాయకులు నగేష్ కోర్‌వార్, బాబు వారణాసి, గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శివ ప్రసాద్, కాశప్ప, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్, రాజన్‌గౌడ్, పవన్‌ఠాగూర్, వార్డు సభ్యులు రాము, రంగారెడ్డి, ప్రభాకర్, వీరేశం పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం



ప్రశంసాపత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

కరన్‌కోట్: ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్ అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన బీసీ ఉత్తమ విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన పేద బీసీ విద్యార్థులను గుర్తించి విద్యలో రాణించేందుకు ఇలాంటి ప్రోత్సహిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. తాండూరు నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ కె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన డిగ్రీ, గత విద్యాసంవత్సరం ఇంటర్‌లలో ఉత్తమ ఫలితాలను సాధించిన 43 మంది బీసీ విద్యార్థులను గుర్తించి ప్రశంసపత్రాలు అందజేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజుగౌడ్, ప్రిన్సిపల్స్ రాజేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు సయ్యద్‌షుఖూర్, జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు బసయ్య, పట్టణ ఏబివిపి అధ్యక్షులు తారకచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు బాధితుల ఫిర్యాదు

తాండూరు రూరల్: కల్యాణలక్ష్మీ కోసం దరఖాస్తు చేసుకుంటే మీ-సేవా కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పేర్లు, పుట్టిన తేదీలుగా తప్పుగా చేసి కార్యాలయాలకు చెప్పులరికేగా తిప్పించుకుంటున్నారని కొందరు బాధితులు గురువారం తహసీల్దార్ రాములుకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన శ్రీనివాస్‌గౌడ్ కూతురు స్వాతిని తట్టేపల్లి గ్రామానికి చెందిన మహేష్‌గౌడ్‌తో వివాహం జరిపించామని, కల్యాణలక్ష్మీకి దరఖాస్తు చేసుకోగా, మహేష్‌గౌడ్ తండ్రి పేరు వెంకటసుబ్బారావు అని ఆన్‌లైన్‌లో తప్పుగా నమోదు చేశారని దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తహసీల్దార్ ఎదుట వాపోయారు. అదేవిధంగా తాండూరుకు చెందిన అశోక్‌గౌడ్ కూతురు స్వప్నను వనపర్తికి చెందిన శివకుమార్‌తో వివాహం జరిపించి కల్యాణలక్ష్మీకి దరఖాస్తు చేసుకోగా, తప్పుడు నమోదు పత్రం వల్ల ఆన్‌లైన్ సర్టిఫికెట్లు కోల్పోతున్నామని తెలిపారు. ఈ విషయంపై తహసీల్దార్ స్పందించి తప్పుడు ధృవపత్రాలు సరి చేయించాలని కోరారు. లేకుండా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తహసీల్దార్ ఎదుట వాపోయారు.

'స్వచ్ఛభారత్'పై అవగాహన

తాండూరు రూరల్: మండల పరిధిలోని స్వచ్ఛభారత్ కింద ఎంపికైన గ్రామాల ప్రధానోపాధ్యాయులకు స్వచ్ఛభారత్ పై క్లస్టర్ కో-ఆర్డినేటర్లు నాగరాజు, సత్యనారాయణ, జయలు అవగాహన కల్పించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పారిశుధ్యం, పాఠశాల పరిశుభ్రత తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులకు క్లుప్తంగా వివరించారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు స్వచ్ఛభారత్ అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, నాగప్ప, కిష్టప్ప, మొగులప్ప, నర్సింహులు ఉన్నారు.

విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ



విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ఉపాధ్యాయులు

బషీరాబాద్: మండలం మైల్వార్ ప్రాథమిక పాఠశాలలో గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాధికారి నర్సింగ్‌రావు విద్యార్థినిలకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తాండూరు మండలంలో..

తాండూరు రూరల్: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం తాండూరు మండలం గౌతాపూర్ పాఠశాలలో వైద్యుడు సైదులు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో జినగుర్తి సూపర్‌వైజర్ వెంకటేష్, రామనుజమ్మ, మరియమ్మ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్ల తనిఖీ

కరన్‌కోట్: తాండూరు పట్టణం పాతతాండూరులోని పలు అంగన్‌వాడి సెంటర్లను స్త్రీ సంక్షేమ శాఖ ఆర్గనైజర్ వీరమణి, సీడీపీవో వెంకటలక్ష్మి తనిఖీ చేశారు. గురువారం నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయా అంగన్‌వాడి సెంటర్లలో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వేశారు. అంగన్‌వాడిలలోని పిల్లల తల్లిదండ్రులకు పూర్వ ప్రాథమిక విద్య, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న కేజీ టూ పీజీ విద్య గురించి పలు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుణ, అంగన్‌వాడి కార్యకర్తల అరుణ పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

బషీరాబాద్: మండల పరిధిలో 2017-18 సంవత్సరానికిగాను ఎస్సీ లబ్ధిదారులు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. ఈనెల 15లోపు మీ-సేవాలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. బషీరాబాద్ ఎస్‌బీఐ బ్యాంకుకు కేటగిరి-1 కింద రూ.1లక్ష లోపు రుణానికి పది యూనిట్లు, రూ.1లక్ష నుంచి రూ.2లక్షలోపు రుణానికి ఐదు యూనిట్లు, రూ.2లక్షల నుంచి రూ.10లక్షల రుణానికి ఒక యూనిట్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు తాండూరుకు కేటగిరి-1 కింద రూ.1లక్ష లోపు రుణానికి ఐదు యూనిట్లు, రూ.1లక్ష నుంచి రూ.2లక్షలోపు రుణానికి ఐదు యూనిట్లు, రూ.2లక్షల నుంచి రూ.10లక్షల రుణానికి ఒక యూనిట్, మైల్వార్ తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు కేటగిరి-1 కింద రూ.1లక్ష లోపు రుణానికి 2 యూనిట్లు, రూ.1లక్ష నుంచి రూ.2లక్షలోపు రుణానికి రెండు యూనిట్లు మంజూరయ్యాయని అన్నారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

తాండూరు డిప్యూటీ తహసీల్దార్‌గా ధనంజయ

తాండూరు రూరల్: తాండూరు డిప్యూటీ తహసీల్దార్‌గా ధనంజయ గురువారం బాధ్యతలు స్వీకరించారు. యాలాల నుంచి బదిలీపై వచ్చిన వీఆర్వో పాండు మల్కాపూర్ వీఆర్వోగా విధుల్లో చేరారు. మిగిలిన మరికొంత మంది బదిలీపై వెళ్లిన వీఆర్వోల స్థానంలో విధుల్లో కొత్తవారు రెండు రోజుల్లో చేరే అవకాశం ఉందని తహసీల్దార్ రాములు తెలిపారు.


వాసవీక్లబ్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు దుస్తుల పంపిణీ

తాండూరు: వాసవిక్లబ్ ఇంటర్‌నేషనల్ ఆధ్వర్యంలో గురువారం అనాధపిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. తాండూరుపట్టణానికి చెందిన వాసవిక్లబ్ సభ్యులు చల్లా వినయ్‌కుమార్ పుట్టిన రోజును పురస్కరించుకుని తాండూరులోని శిశుగృహలో గల అనాధపిల్లలకు బట్టలు, కేకులు, పండ్లు, చాక్లెట్లు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు హరీష్‌కుమార్, వీరేశం, వెంకట్‌దాస్, గునవర్ధన్, సంతోష్, మహేష్, మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు
జేఎల్‌బీ శాస్త్రి, ఏసీవో
9885228979
అడ్వర్టైజ్‌మెంట్స్ (ప్రకటనల) కొరకు
టి.కాశప్ప
9493451293
మీ ప్రాంత సమస్యలు మా దృష్టికి తేవాలనుకుంటున్నారా!
శ్రీనివాసాచారి
9985411091



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ం వైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం



తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం



మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు

మోదం.. ఖేదం

● రైతులకు షాపంగా మారుతున్న రైతుబజార్లు ● అక్కడ వ్యాపారులదే హవా..
● అన్నదాతలకే చోటు లేని వైనం ● ఇదీ.. జిల్లా కేంద్రంలోని రైతుబజార్ దుస్థితి

కాంగ్రెస్ హయాంలో వికారాబాద్‌లో రైతు మార్కెట్ నిర్మాణం చేపట్టింది. కాని ప్రారంభానికి నోచుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రారంభించినప్పటికీ వ్యాపారులు రాజ్యమేలుతున్నారు. రైతులకు చోటు లేకుండా ఆక్రమించుకుని దబాయిస్తున్నారు. రైతులు చేసేదేమీ లేక రోడ్లపైనే కూరగాయలను విక్రయిస్తున్నారు. రైతు బజార్ అన్నదాతలకు శాపంగా.. వ్యాపారులకు వరంగా మారింది.

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలో రైతులు రోడ్లపై కూరగాయలు అమ్ముకోవడంతో 2013 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం రైతు బజార్ నిర్మాణాన్ని చేపట్టింది. రైతు బజార్ నిర్మాణం పూర్తి అయినప్పటికి రాజకీయ కారణాలు మూలంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బజార్‌ను ప్రారంభించలేదు. ఆ తరువాత ప్రభుత్వం, రాష్ట్రం మారిపోయింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2015లో రైతు బజార్‌ను ప్రారంభించారు. రైతు బజార్‌ను ప్రారంభించినప్పటికి అధికారుల పర్యవేక్షణ చిత్త శుద్ధి లోపించడంతో రైతులు రైతు బజార్‌కు రాకుం డా పట్టణంలోని శుభాష్ నగర్‌లో రోడ్లపై అమ్ముకునేందుకు మొగ్గు చూపారు. అప్పట్లో వికారాబాద్ లో రైతు బజార్ ప్రారంభం అయినట్లు తెలియ పోవడంతో కోనుగోలు దారులు రైతు బజార్‌కు రాలేదు. మూడు సార్లు రైతు బజార్ మూత పడిన తరువాత అప్పటి సబ్‌కలెక్టర్ అళహా వర్షిణి ప్రత్యేక చొరవతో రోడ్లపై కూరగాయలు అమ్ముతున్న రైతులను బలవంతంగా రైతు బజార్‌కు తరలించారు. రైతులతో పాటు రోడ్లపై వ్యాపారులు కూరగాయలు అమ్మకాలు జరపకుండా ఉండేందుకు రైతుబజార్‌లో తాత్కాలికంగా వ్యాపారులు కూరగాయలు అమ్ముకునేందుకు అవకాశం కల్పించారు. ఇదే అదునుగా వ్యాపారులు అక్కడ పాతుకు పోయారు. ఏడాది పాటు వ్యాపారులు రైతుబజార్‌లో వ్యాపారం చేస్తూ వచ్చారు. రైతులు వ్యాపారుల కంటే తక్కువ దరకు కూరగాయలు అమ్మితే వారిపై వ్యాపారులు దాడులు చేసేవారు. దీంతో పరిస్థితిని చక్కబెట్టేందుకు మార్కెట్ కమిటీ నాలుగు నెలల క్రితం ఓ నిర్ణయం తీసుకుంది. రైతు బజార్ పక్క నే ఉన్న ఖాళీ స్థలంలో వ్యాపారులకు కమర్షియల్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు వ్యాపారులు కమర్షియల్ మార్కెట్‌లోకి తరలి వెళ్లారు. రైతు బజార్‌లో రైతులు అమ్మే కూరగాయలు చవకగా, తాజాగా ఉంటాయన్న అభిప్రాయంతో రైతు బజార్‌లో మాత్రమే కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరిచారు. దీంతో కూరగాయల వ్యాపారుల వ్యాపారం అంతంత మాత్రంగానే ఉండటంతో మళ్లీ రైతు బజార్‌లోనే వ్యాపారులు కూరగాయలు అమ్మడం ప్రారంభించారు. దీంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. ప్రస్తుతం వ్యాపారుల కంటే రైతులు ఒక్కరూపాయి తక్కువ ధరకు అమ్మినా రైతులపై దాడులు చేస్తున్నారు.

ఎస్టేట్ అధికారి లేక ఇబ్బందులు..

ప్రతీ రైతు బజార్‌కు ఒక ఎస్టేట్ ఆఫీసర్ ఉంటాడు. వికారాబాద్ రైతు బజార్ ప్రారంబించి రెండు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఎస్టేట్ అధికారిని నియమించలేదు. దీంతో రైతు బజార్‌లో సిబ్బంది ఇష్టారాజ్యంగా మారింది. రైతులకు తూకం వేసేందుకు కాంటలు ఇవ్వక పోవడంతో రైతులు ఇంటి నుంచి కాంటలు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకుంది. మండల తహసీల్దార్ మూడు నెలల కాలవ్యవది కలిగిన రైతు బజార్ కార్డును రైతులకు ఇవ్వాల్సి ఉంటుంది. రైతులు ఏ పంటవేశారనే విషయాన్ని క్షేత్ర స్థాయిలో రెవెన్యు సిబ్బంది పరిశీలించి ఈ కార్డుపై నమోదు చేస్తారు. తహసీల్దార్ ఇచ్చిన రైతు బజార్ కార్డును బట్టి రైతు బజార్ ఎస్టేట్ అధికారి రైతులు తాము పండించిన కూరగాయలు విక్రయించేందుకు అనుమతి ఇస్తారు. అదే విధంగా తూకం వేసేందుకు తూకం యంత్రాలు, కాంటలు ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం వికారాబాద్ రైతు బజార్‌లో ఒక్కరి వద్ద కూడ ఈ రైతు బజార్ కార్డులు కనిపించడంలేదు. ఎస్టేట్ అధికారి లేక పోవడం మూలంగా అక్కడ ఇష్టారాజ్యంగా మారింది.



రైతు బజార్‌లో తిష్టవేసిన వ్యాపారులు



అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతుల సంక్షేమాన్ని ధృష్టిలో ఉంచుకుని ఈ రైతు బజార్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రైతు బజార్ నిర్వాహనం అస్తవ్యస్తంగా మారింది. వ్యాపారుల వద్ద నుంచి మాముల్లు దండుకుని మార్కెట్ కమిటీ పాలక వర్గం, అధికారులు పట్టించుకోవడం లేదు.

- యూత్ కాంగ్రెస్ వికారాబాద్ డివిజన్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి



నెలాఖరులోపు ఎస్టేట్ అధికారిని నియమిస్తాం

సిబ్బంది సరిపడా లేకపోవడం ఇబ్బందిగా మారింది. రైతు బజార్ పూర్తిగా తమ ఆధినంలో ఉన్నా ఏస్టేట్ అధికారి, సూపర్ వైజర్లు లేక ఇబ్బందులు ఉన్నాయి. ఇప్పటికే ఎస్టేట్ అధికారి, ఒక సూపర్ వైజర్‌ను నియమించేందుకు ప్రభుత్వం రిక్రూట్ మెంట్‌ను చేపట్టింది. ప్రస్తుతం నియామక ప్రక్రియ కొనసాగుతుంది.

- శ్రీనివాస్. మార్కెట్ కమిటీ సెక్రటరీ, వికారాబాద్.

తోడేస్తున్నారు..

● యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా ● కబోదిలా వరిఇన అధికార యంత్రాంగం
● పర్మిట్లపేరుతో చెరువులు, వాగులను తొవ్వుతున్న ఇసుక వ్యాపారులు
● ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలల్లో కృత్రిమ ఇసుకతయారీ
● చోటా, మోటా నాయకుల అండదండలతో రెచ్చిపోతున్న ఇసుకాసురులు



ఇసుక కోసం తీసిన గోతులు

ఆమనగల్లు: ఇసుక వ్యాపారులు ఇష్టారాజ్యమేలుతున్నారు. ఆమనగల్లు , కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల పరిధిలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా, నిర్భయంగా కొనసాగిస్తున్నారు. ఇసుకాసురుల చేతివాటంతో నిఘా నేత్రం నిద్రపోతుంది. రాత్రి, పగలనక చెరువులు, వాగులు వ్యాపారులు తోడేస్తున్నారు. కొన్నిచోట్ల చెరువులు, కుంటల నుంచి, సొంతపొలాల నుంచి మట్టిని తీసుకువచ్చి మరోచోట కృత్రిమ ఇసుక తయారు చేస్తున్నారు. ప్రభుత్వ పనులు, పర్మిట్ల పేరుతో కొద్ది రోజు లుగా కొందరు వ్యాపారులు, కొందరు అధికారులు చేతులు కలిపి నిత్యం ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా వందల ట్రిప్పులు ఇతర పనులకు ఇసుక తరలిస్తూ లక్షలు వెనకేసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. నిర్భయంగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ఆయా మండలాల్లో సర్వత్రా విమర్షలు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి, ఇళ్లలో చిన్న చిన్న మరమత్తు పనులకు సామాన్యులెవరైన ట్రాక్టర్, ఎండ్లబండ్ల ద్వారా ఇసుక తెప్పించుకుంటే అదెదో పెద్ద తప్పుగా భూతద్దంలో చూపించి తమ ప్రతాపం చూపే పోలీస్‌పవర్ ఇప్పుడు మాత్రం కబోదిలా మారింది. ఇటీవల మిషన్ భగీరథ పేరుతో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పరిధిలో ఇసుక అక్రమ రవాణకు రెక్కలొచ్చాయి. ఇసుక రవాణను అడ్డుకుంటే అభివృద్ధి ఆగిపోతుందని తామే చూసి చూడనట్లు వ్యవహరించాల్సి వస్తుందని చేయితడుస్తున్న కొందరు అధికారులు తమ తప్పి దాన్ని కప్పిపుచ్చుకునే కొత్త నాటకానికి తెరలేపారు. ఇసుక అక్రమ రవాణలో కొందరు చోటమోట నాయకులకు కూడ సంబందాలు ఉం డడంతో ఎవరైన అక్రమ రవాణ గురించి అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు నోటి దురుసుతో బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. కొన్ని గ్రామాలలో ఇసుక కోసం తీసిన గోతులు బావులను తలపిస్తున్నాయి.

కృత్రిమ ఇసుక తయారీ

కొందరు ఇసుకా సురులు పొలాల్లో లారీల కొద్ది మట్టిని తీసుకువచ్చి మో టార్ల ద్వారా కృత్రిమ ఇసుక తయారు చేస్తూ పట్టణాలు, గ్రామాలకు తరలించి ట్రాక్టర్ ఇసుక 4 నుంచి 6వేలు, టిప్పర్‌కు 8 నుంచి 14 వేల వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఆమనగల్లు మండలం మంగళపల్లిలో పెద్ద ఎత్తున ఇసుక డంపులు ఏర్పాటు చేసుకొని రాత్రి వేళలలో గుట్టు చప్పుడు కాకుండా ఆమనగల్లు, తలకొండపల్లి మండలాలకు తరలిస్తున్నారు. పలువురు రైతుల పొలాల్లో ఇసుక మేటలు ఉన్నాయి. దీనికి రైతులకు కొంత మేర డబ్బు ఇచ్చి చివరకు ఎక్స్‌కావేటర్ల ద్వారా కూడా ఇసుక తోడేస్తున్నారు. శెట్టిపల్లి, కోనాపూర్, మేడిగడ్డ, శంకర్‌కొండ, రాంనుంతల, వితాయిపల్లి తదితర ప్రాంతాలలో కూడ కృత్రిమ ఇసుక తయారవుతున్నట్లు ఫిర్యాదులున్నాయి. గౌరారం, శెట్టిపల్లి, సీతారంనగర్ తండాలకు చెందిన ముగ్గురు వ్యాపారులు అధికారుల, ప్రజాప్రతినిధుల అండదండలతో ఇసుక వ్యాపారులు మాఫీయాను తలపించే రీతిలో సాగిస్తున్నారు. అప్పుడప్పుడు ఎవరైన ఫిర్యాదులు చేస్తే పట్టుకుంటున్న అధికారులు ఆతర్వాత వాటికి పర్మిట్లు ఉన్నాయని వది లేస్తుండడం గమనార్హం. కడ్తాల మండలం మైసి గండి తండాలు, గోవిందాయిపల్లి, ముద్వి న్, మర్రిపల్లి, రావిచేడ్, వాస్ దేవ్‌పూర్, బాలాజీనగర్ తండా, చరికొండ, అన్మాస్‌పల్లి, తలకొండపల్లి మండలం పడకల్, రామ కృష్ణాపూర్, చీపు నుంతల, చుక్కాపూర్, యెడవల్లి, మాడ్గుల మండలం ఆర్కపల్లి, సుద్దపల్లి, కలకొండ, దిల్‌వార్‌కాన్‌పల్లి, అవురుపల్లి, ఇర్విన్, అప్పారెడ్డిపల్లి, నల్లచెరువు, అన్నె బోయిన్‌పల్లి తదితర గ్రామాల నుంచి కూడ ఇసుక అక్రమ రవాణ తరుచూ సాగుతుందన్న ఆరోపణాలున్నాయి. వెల్దండ మండలం అజిలాపూర్, అంతిరెడ్డిపల్లి నుంచి కూడ ఆమనగల్లుకు ఇసుక అక్రమ రవాణ యథేచ్ఛగా సాగుతుంది. అసలే వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటి రైతులు సాగుకు దూరమ వుతున్నారు. తాగునీటికి కూడ తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణ, తోడకంతో నీరు పాతాళానికి పడిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేర పరిశోధన విషయంలో పకడ్బందీగా వ్యవహరించే సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషన రేట్లకు ఓ గొప్ప పేరుంది. కాగా జిల్లాల పునర్విభజనలో భాగంగా మహ బూబ్‌నగర్ నుంచి రంగారెడ్డిలో కలిసిన ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల లో ఇసుక రవాణకు బ్రేకు పడు తుందని భావించిన అందుకు విరుద్ధంగా నాటి పాలమూరు జిల్లా కంటే నేడు ఎక్కువగా సాగుతుండడం విమర్శలకు తావిస్తుంది.

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultation with the Government of India, has issued eight tranches of Sovereign Gold Bonds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Reserve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),

BANK PO/ CLERKS EXAM SPECIAL

c) Hyderabad (Telangana),
